నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
ఆదివారం ఆగస్టు 25, 2024
www.navatelangana.com

# అన్నారం దర్గాలో యథేచ్ఛగా 'నిలువు దోపిడీ'

దర్గాకు వచ్చే సందర్శకుల జేబుకు చిల్లులు
ధనిక, పేద తేడా లేకుండా దోచుకుంటున్న వైనం
మేకలు, కోళ్ల హలాల్, తాయత్తుల పేరుతో మోసం..
ఆదాయమంతా అక్రమార్కుల పాలు
భారీగా వక్ఫ్ బోర్డు ఆదాయానికి గండి
వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ కనుసన్నల్లోనే జరుగుతోందని
బహిరంగంగా వెల్లువెత్తుతున్న ఆరోపణలు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలం హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలీ అన్నారం షరీఫ్ దర్గాలో దోపిడీకి అంతు లేకుండా పోయింది. దీంతో దర్గాకు వచ్చే సందర్శకులు దేవుడి దర్శనానికి వచ్చిన సంబురం లేకుండా దోపిడీకి గురయ్యామనే అంతర్మథనంలో మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దర్గాకు జిల్లాలోని నలుమూలల నుంచి సుదూర ప్రాంతాల నుండి భక్తులు ప్రతి శుక్రవారం దర్గా దైవ దర్శనానికి వస్తుంటారు. ఇదే అదనుగా భావించి దర్గాలో నిర్వాహకులు ధనిక, పేద తేడా లేకుండా దోచు కుంటున్నారు. దీంతో చేసేదేమీ లేక కనీసం తెచ్చుకున్న డబ్బులు సరిపోక చాలా మంది సందర్శకులు మనశ్శాంతికి నోచుకోకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే అన్నారం దర్గా షరీఫ్‌లో పెట్టుబడి పెట్టి టెండర్లు దక్కించుకున్న వాళ్లు ఒకరైతే.. అక్రమంగా దర్గాలో దోచుకునే వాళు కొంతమంది ఉన్నారని సందర్శకులు, స్థానికులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు.

**హలాల్‌లో నిలువు దోపిడీ**

దర్గాకు వచ్చే సందర్శకులు కోళ్లు, గొర్రెలు, మేకలను తీసుకువచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇదే అదునుగా భావించి కొంతమంది అక్కడ హలాల్ చేసే ప్రదేశంలో కోడికి రూ.లు40, మేకకు రూ.150లు అధికారికంగా టికెట్ ఇవ్వగా హలాల్ చేసిన వ్యక్తి గొర్రెకు 100, కోడికి రూ.30 చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఎనకటి నుంచి ఇంతే, ఇప్పుడేమీ కొత్త కాదని తేల్చి చెబుతున్నారు. ఒక్కో మేకకు వేలల్లో వసూలు చేస్తున్నారు. ఇదంతా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్‌కు తెలిసే జరు గుతుందని సందర్శకులు బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం.



**పక్కదారి పడుతున్న చిన్న దర్గాల ఆదాయం**

అన్నారంలోని ప్రధాన దర్గా మినహా మిగిలిన 5చిన్న దర్గాల్లో హుండీలు, తాయత్తుల నుంచి వచ్చే ఆదాయం కొంతమందికే చెందుతుందని స్థానికులు చర్చించు కుంటున్నారు. వాస్తవంగా తాయత్తులు భక్తులకు ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉండగా రూ.150 నుండి రూ.200 రూపాయలు చొప్పున ముక్కుపిండి ఖరాఖండిగా వసూలు చేస్తున్నారు. 5చిన్న దర్గాల్లో హుండీల ద్వారా వచ్చే ఆదాయం కూడా కొంతమంది జేబులోకే వెళ్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**వాహనాల పూజల్లో నిలువు దోపిడీ**

కొత్త వాహనాలు కొనుగోలు చేసిన వారు అన్నారం బాబా సన్నిధిలో పూజలు నిర్వహించుకోవాలని తరుచుగా వందలమంది వస్తుంటారు. ప్రతీ శుక్రవారం వందల సంఖ్యలో చిన్న, పెద్ద వాహనాలు పూజల కోసం వస్తుంటాయి. వాహనాన్ని బట్టి టికెట్ రెట్లు ఉంటాయి. కానీ టికెట్‌తో సంబంధం లేకుండా అడ్డగోలు ఛార్జీలు వసూలు చేసి భక్తుల జేబులకు చిల్లులు వేస్తున్నారని పలుమార్లు భక్తులు ఆరోపించారు. దర్గాలో దోపిడీపై భక్తులు మండి పడుతున్నారు. ఈ దోపిడీ దారుల వల్ల అన్నారం ప్రతిష్టకు భంగం కలుగుతుందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ ఏనాడు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**దోపిడీ జరిగితే నేనేం చేయాలి : వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ రియాజ్‌జీ**

అన్నారం షరీఫ్ దర్గాలో భక్తులపై నిలువు దోపిడీ జరుగుతుందని శనివారం 'నవ తెలంగాణ' సంబంధిత దర్గా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్‌ను ఫోన్‌లో వివరణ కోరగా నేనేం చేయాలి. ఎప్పటి నుంచో ఈ దోపిడీ జరుగుతుది. అయితే దీంటో కొత్తగా చెప్పుకునేది ఏముందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఈ విషయపై నా పై అధికారులు చూసుకుంటారు, నన్ను ఎందుకు అడుగుతున్నారని, మీరు పత్రికల్లో ఏం రాసుకుంటారో రాసుకోండని ఫోన్ పెట్టేశారు. ఏదీ ఏమైనా అన్నారం షరీఫ్ దర్గాలో జరుగుతున్న దోపిడీపై వక్ఫ్‌బోర్డు ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు త్వరితగతిన, పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ జిల్లా పర్యటనలో భాగంగా లక్నవరం సరస్సు ఐర్లాండ్ సందర్శించనున్న నేపథ్యంలో సుందరికరణ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐర్లాండ్‌లో గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని, ఐర్లాండ్ సుందరీకరణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి. హెచ్. మహేందర్ రెడ్డి, ఈ ఈ పంచాయత్ రాజ్ అజయ్ కుమార్, డిఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై ప్రజలను చైతన్యపర్చాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

నవతెలంగాణ వరంగల్

ఓటు హక్కు వినియోగం పై ప్రజలను చైతన్యం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఓటర్ చైతన్య కార్యక్రమాల నివేదిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంగా స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా



చేపట్టిన ఓటరు చైతన్య కార్యక్రమాల విజయవం తంలో వివిధ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమాలైనా, పౌర సమాజ చైతన్యంతో, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతోనే విజయ వంతం అవుతాయన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చారిటబుల్ ట్రస్ట్ వరంగల్, హనుమ కొండ జిల్లాల కన్వీనర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ గాంధీ-గుడి ఆధ్వర్యంలో చైతన్య రథాన్ని ఏర్పాటు చేసుకొని హనుమకొండ, వరంగల్, కాజీపేట త్రినగరిలోని వివిధ కాలనీలలో తిరుగుతూ ఓటు హక్కు వినియోగంపై ప్రజలను చైతన్య పరుస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఫ్లేకార్డులతో ర్యాలీలు నిర్వహించి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఓటింగ్ శాతం పెంపుదలకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వాములం అయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యదేవి, ఎల్డిఎం రాజు, ప్రముఖ సామాజిక వేత్త, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరుశరాములు పాల్గొన్నారు.

**ప్రత్యేక ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దు**

ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో జాప్యం వహించకుండా త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగులు, వయోవద్దులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యదేవి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ప్రజావాణికి దివ్యాంగులు, వద్దులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు.మొత్తం దరఖాస్తులు (17) రాగా అందులో డిఆర్డిఓ 8, సివిల్ సప్లై4, ఆర్డీవో వరంగల్1,ఎంప్లాయిమెంట్ శాఖ 3,జిల్లా విద్యాశాఖ 1ఉన్నాయి. దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పర్వతగిరి మండలంలోని ముంజాలకుంట తండాలో శనివారం చోటు చేసుకుంది. తండా వాసుల వివరాల ప్రకారం అదే తండాకు చెందిన గుగులోత్ గణేష్(30) అనే వ్యక్తి వంట పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తండాలోని ఓ రైతు వ్యవసాయ పొలం గట్టు మీద



గణేశ్ మృతి చెంది ఉన్నాడు. కంటికి బలమైన గాయం కాగా ఒంటి పై అక్కడక్కడ దెబ్బలు ఉన్నాయి. దీంతో అతని పై ఎవరో దాడి చేసి హత్య చేసి ఉంటారని తండావాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతునికి బార్య సరిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ ను వివరణ కోరగా మృతి చెందింది వాస్తవమేనని, ఇంకా ఫిర్యాదు అందలేని, విచారణ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## వైద్యశాఖలో సూరిటిండెంట్ల నియామకం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సూపరింటిండెంట్‌గా డాక్టర్ జి స్వర్ణకుమారిని నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమెతో పాటు కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ వి మురళీకష్ణ, వరంగల్ ప్రాంతీయ ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజా భరత్ కుమార్, ప్రభుత్వ టీబీ, చెస్ట్ హాస్పిటల్ సూపరిండెంట్‌గా డాక్టర్ సంజీవ్‌కుమారి, సికేఎం ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ సూపరిండెంట్‌గా డాక్టర్ జి షర్మిల, హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ సూపరిండెంట్‌గా డాక్టర్ జె రాజేశ్వరిలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధుల నయం

**- 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర**

**- కాశిబుగ్గలో వద్ధాప్య వైద్య శిబిరం**

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆయుర్వేదిక వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చునని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అన్నారు. జాతీయ ఆయుష్ మిషన్ లో భాగంగా శనివారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్య బృందం ఆధ్వర్యంలో కాశిబుగ్గలోని కెవి ఎస్ ఫంక్షన్ హాల్ లో వద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పోరేటర్ గుండేటి నరేంద్ర కుమార్



మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం పురాతన కాలం నుండి బహుళ ప్రచారంలో ఉందని అన్నారు. ఆయుర్వేదిక్ మందులు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా నిదానంగా పనిచేస్తాయన్నారు. ప్రస్తుతం ఆయుర్వేద వైద్యాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాయని మనదేశంలో కూడా ఇంకా ప్రచారం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఈచికిత్స ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుర్వేదిక వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. అనంతరం ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాలలో ప్రతిరోజు 300మంది అవుట్ పేషెంట్స్, 60మంది ఇన్ పేషెంట్స్ వైద్య సేవలు పొందుతున్నట్లు తెలిపారు. తమ హాస్పటల్‌లో 37రకాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాగా వైద్య శిబిరంలో సుమారు 200మంది వద్దులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోనెరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జరపాల హరికిషన్ నాయక్, డాక్టర్ వసంత, డాక్టర్ శ్వేత, డాక్టర్ జ్యోతి, డాక్టర్ కమల కుమారి, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ అంజలి, జాతీయ ఆయుష్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ ఫార్మసిస్టులు ఓదెలు, దయాకర్, అజార్ పాషా సీనియర్ సిటిజన్ ప్రతినిధులు సదానందం, గోవర్ధన్, నరసింహ రాములు, రాజేంద్రప్రసాద్, రాజమౌళి, లింగమూర్తి, జోగిరెడ్డి, కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ఉంటాం

**జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి**

నవతెలంగాణ-మంగపేట

మంత్రి సీతక్క అండదండలతో ఆపన్న సమయంలో పేద ప్రజలకు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండ లంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన బట్ట సతీష్ కుటుంబాన్ని శనివారం నాంరెడ్డి సాంబ శివరెడ్డి పరామర్శించి ఓదార్చారు. మతుడు సతీష్ సతీమణి



బట్ట నిర్మలకు రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఆపద సమయంలో ఉన్నవారిని కాంగ్రెస్ పార్టీ తరపున ఆదుకుంటామని అధైర్య పడవద్దని అన్నారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందర్లపాటి శ్రీనివాస్ విరాళంగా ఇచ్చిన ఇరవై ఐదు కేజీల బియ్యాన్ని సాంబశివరెడ్డి సతీశ్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కొత్త మల్లూరు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాటూరు నరసింహారావు జిల్లా కాంగ్రెస్ నాయకులు బట్ట రామారావు కాంగ్రెస్ నాయకులు చందర్లపాటి శ్రీనివాస్, మాటూరి పరమేశ్వరరావు, మాటూరి ప్రశాంత్, బట్ట సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరంగల్ పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పట్టణాన్ని మహా నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయ సమావేశ మందిరంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధికారులు, పలు శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్షంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు పలు మార్లు సమావేశాలు నిర్వహించి పలు సూచనలు అందించామని తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్‌ను 2050నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతి పాదించాలని సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలన్నారు. ఇప్పటికే కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్‌ప్లాన్‌లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, అశ్విని కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్, గౌతమ్ సిడీఎంఏ, హరిచందన రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి, అజిత్ రెడ్డి కుడా సీపీఓ, కాన్సల్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ అన్ని రంగాల్లో రాణించాలని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం సందర్శించారు. విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కొనసాగుతున్న డిజిటల్ తరగతులను పరిశీలించి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోడల్ స్కూల్ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో డైనింగ్ హాల్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం




రామానంద్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు రాజేందర్, రాజ్ కుమార్, రవిశంకర్, వీరబాబు, మల్లేశం, సంతోష్, శశి, భవాని, నాగేంద్ర, కుమార్, కోటి, అమీనా సుల్తానా, కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవఖానాలకు అస్వస్థత

**- అటువైపు వైపు**
**కన్నెత్తి చూడని వైద్యులు**
**- నిద్రావస్థలో వైద్య ఆరోగ్యశాఖ**



నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తే డ్యూటీ డాక్టర్లు డుమ్మాలు కొట్టడంతో పల్లె దవాఖానాలకు అస్వస్థత వచ్చింది. మండలంలో 11పల్లె దవ ఖానాలను ఏర్పాటు చేయగా ఎనిమిది మంది డాక్టర్లను వైద్య ఆరోగ్యశాఖ నియమించింది. శనివారం మండలంలోని ఏ ఒక్క పల్లె దవాఖానా తెరుచుకోక పోవడం విస్మయానికి గురి చేసింది. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పనిసరిగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం హుకుం జారీ చేసినప్పటికీ ప్రజాధనాన్ని జీతభత్య రూపకంగా తీసుకుంటున్న డాక్టర్లు విధులకు హాజరు కాకుండా కాలం వెలదీస్తున్నారని గ్రామాల్లోని ప్రజలు అంటున్నారు. పల్లె దవాఖానాలో ఉండవలసిన సిబ్బంది కూడా మచ్చుకైనా కనిపించకపోవడం శోచనీయం. వైద్య ఆరోగ్యశాఖలో నెలకొన్న మూస ఉరవడిని ప్రక్షాళన చేసి కార్పొరేట్ స్థాయికి మించి వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తే డాక్టర్లు మాత్రం అనేస్తేషియా మత్తులో పేషెంట్ అచేతనంగా పడివున్న మాదిరిగా ప్రవర్తిచడం సరికాదంటున్నారు.కాట్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె దవఖానాను వారం రోజుల నుండి తెరవడం లేదు దానికి ప్రత్యేక సాక్ష్యం దావఖానాలో ఉన్న రిజిస్టర్‌లోని సంతకాలే అని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రభుత్వా సుపత్రి వైద్యురాలిని నవతెలంగాణ వివరణ కోరగా... విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మండలస్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వారధి ఫౌండేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. శనివారం పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి ఉత్తర్వుల మేరకు మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు చెన్నారావుపేట మండల స్థాయి వ్యాసరచన,



ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేసినట్లు మండల నోడల్ ఆఫీసర్ సరళ తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 14మంది విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో, ఆరుగురు విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొన్నారు. ఉపన్యాస పోటీలలో కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులు వర్షిత, సింధుజ, వ్యాసరచన పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అక్షిత, సాత్విక అనే విద్యార్థులు ప్రథమస్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. వీరు ఈనెల 28వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీరావు, సుందర్, రజిని, హరి, అశోక్, అనుపమ, శంకర్, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప, హేమలత, ఎమ్మార్సీ సిబ్బంది స్వప్న, అశోక్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ క్లినిక్‌లో డిప్యూటీ డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాలు మేరకు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, టీబి నియంత్రణ ఎయిడ్స్, లెప్రసీ విభాగం అధికారి డాక్టర్ ఏ రాజేశం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విపిన్ బందం ములుగులో స్టార్ హాస్పిటల్ ను క్లినికల్ ఎస్టాబ్లిష్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ లో భాగంగా



తనిఖీ చేశారు. ఈ తనిఖీలా హాస్పిటల్ నందు సిటిజన్ చార్ట్, ధరల పట్టిక ,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేనట్లు నిర్ధారించారు. పై విధమైన సర్టిఫికెట్లు లేనందున హాస్పిటల్‌కు నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్యకు ఆదేశించారు. ఈ తనఖీలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, పూర్ణ సంపత్ రావు, సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

## తిథి భోజన భోజనం కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

శిక్ష సప్తాహ్‌లో భాగంగా తిథి భోజనం కార్యక్రమాన్ని శనివారం మండలంలోని కమలాపురం జెడ్పీ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పలు సేవా కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్న జ్వాలా యూత్ సభ్యుల చొరవతో నేడు తిథి భోజన కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠ



శాలల్లో చదువుతున్న విద్యా ర్థులకు పోషకాహారాన్ని అందించడంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేసే సంకల్పంతో ఈ తిథి భోజనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రముఖులు పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇంకా ఎవరైనా తమ ఇండల్లో జరిగే వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఒక్కపూట మధ్యాహ్న భోజనం అందించడం కోసం ఈ తిథి భోజన కార్యక్రమం సంకల్పించబడిందని తెలిపారు. కమలాపురం గ్రామానికి చెందిన యలవర్తి పూర్ణచందర్‌రావు, తేజస్విని లా వివాహం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సుమారు 200 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కాగా పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ శాలువా మెమొంటోతో సత్కరించారు. గ్రామంలోని ప్రముఖులు ప్రజలు ముందుకు వచ్చి తిథి భోజన కార్యక్రమ అమలులో పాలుపంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారావు కంటెం నాగమణి జ్వాలా యూత్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగల రాకేష్ పాల్గొన్నారు.

## దేవాలయ హుండీ చోరీ

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

షిరిడి సాయిబాబా దేవాలయంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు పడి దేవాలయం హుండీని ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయాన్నే ఆలయ పూజారి గుడి తలుపులు చూడగా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా హుండీ కనపడకపోవడంతో ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ స్థానిక ఎస్సైకి సమాచారం అందించారు. ఎస్సై గుడి వద్దకు చేరుకొని సంఘటన తీరుని పరిశీలించారు. దేవాలయానికి కొంచెం దూరంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హుండీ ఉన్నట్లు గుర్తించారు. ఎస్ఐ అక్కడికి వెళ్లి చూడగా హుండీ తాళాలు పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను దొంగలు తీసుకెళ్లినట్లు ఉంది. దీంతో కేసు నమోదు చేసి దుండగుల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సభ్యత్వాల సేకరణ

నవతెలంగాణ-మంగపేట

వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం సీనియర్ పాత్రికేయులు వేమా సురేష్, ఎర్రం స్వామి సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా పలువురు సీనియర్ విలేకరులు తమ



సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోగా ఇతర యూనియన్‌ల నుంచి వచ్చిన వారికి నూతన సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రేమ సురేష్, ఎర్రం స్వామిలు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన సంక్షేమ పథకాలు అందించడం కోసం టియుడబ్ల్యూజే నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఇస్మాక్, వడ్లకొండ శ్రీనివాస్, కురిమిళ్ల శ్యామ్, పల్లాపు రమేష్, ఇప్పాల నరేష్, ఎండీ రఫీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం ఆగస్టు 25, 2024 www.navatelangana.com


## ప్రతీ ఇంటిలో ఇంకుడుగుంత నిర్మించుకోవాలి



**నవతెలంగాణ-దామెర**

వర్షపునీటిని ఒడిసిపట్టి భూమిలో నీటిని భూమిలో ఇంకిం చేందుకు ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతను నిర్మించుకోవాల ని ఏపీఓ శారద అన్నారు. మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి 25 ఇంకుడు గుంతలను నిర్మించు కోవడానికి ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని ఈ నిర్మాణానికి రూ.6వేలు అందిస్తున్నట్లు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండి వ్యాధులు ప్రబల కుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

## దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి విజయవంతం

- **జిల్లా సంక్షేమ అధికారి బీ.రాజమణి**

**నవతెలంగాణ-సుబేదారి**

ప్రతి నెల నాల్గవ శనివారం దివ్యాంగుల కోసం నిర్వహించే ప్రత్యేక ప్రజా వాణిలో భాగంగా శనివారం జరిగిన ప్రత్యేక ప్రజావాణిలో (5) దరఖాస్తులు వచ్చినట్లు అందులో (3) దరఖాస్తులు ఉపాధి కల్పన కొరకు (1) దరఖాస్తు అంత్యోదయకార్డు కొరకు (1) దరఖాస్తు, సహాయఉపకరణము కొరకు వచ్చా యని, ఆయాదరఖాస్తులను తగుచర్యకోసం సంబందించిన శాఖలకు పంప డం జరిగుతుందని జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి తెలిపారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**నవతెలంగాణ-సుబేదారి**

కేంద్ర ప్రభుత్వం వృత్తి నైపుణ్య అభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి సఫల్ స్కీంలో పారిశ్రామిక వేత్తల అవగాహన కార్యక్రమం యూనివర్సిటీ ఆర్ట్స్అండ్‌సైన్స్ కాలేజీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి మాట్లాడుతూ వి ద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సరిగా వినియోగించుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులు భవిష్యత్ పారిశ్రామిక వేత్తలుగా కావచ్చన్నారు. డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులందరికి ఉగ్యోగాలు లభించక పోవచ్చు ఈ కార్యక్రమం ద్వారా వృత్తినైపుణ్య అవగాహన పెంపొందించుకొని మీ భవిష్యత్‌ను బాగుచేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఎస్ఐఈఎస్ బియూడి కో-ఆర్డినేటర్ షఫీయీర్ రెహమాన్, రిసోర్స్ పర్సన్స్ పూర్ణ, శశికాంత్, డాక్టర్ ఎల్లయ్య విద్యార్థుల ప్రతినిధి గైక్వాడ్, నగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డుల దరఖాస్తుల గడువు పొడిగింపు

**నవతెలంగాణ-సుబేదారి**

మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం తరపున వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరచిన బాల బాలికలకు ప్రతి ఏటా ప్రదానం చేస్తున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు ఔత్సాహిక బాలబాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి గాను అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు నామినేషన్ల ప్రక్రియకు గతంలో ఇచ్చిన ప్రకారం జులై31 కాగా, కేంద్ర మహిళాభివృద్ధి శిశుసంక్షేమ మంత్రిత్వ శాఖ సూచన మేరకు ఆగస్టు 31 వరకు పొడిగించినట్లు తెలిపారు.దరఖాస్తులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, 18 ఏళ్లలోపు బాల బాలికలు ఆవిష్కరణ,సజనాత్మకత, సా మాజిక సేవ, పర్యావరణం పరిరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, సైన్స్,టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచిన బాలల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హులైన వారు తమదరఖాస్తులను ఈనెల 31లోపు ఆన్‌లైన్లో http://awards.gov.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఆఫ్ లైన్ లో దరఖా స్తు చేసుకునే వారు సుబేదారి లోని బాల రక్షా భవన్ సెకండ్ ఫ్లోర్ ఆసుంతా భవన్‌లో లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయం జి1, జి2 లో సంప్రదించాలని రాజమణి పేర్కొన్నారు.

## ముగిసిన సీపీఐ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాలు

**నవతెలంగాణ-వరంగల్**

సీపీఐ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాలు శనివా రం హన్మకొండలో ముగిశాయి. ఈ నెల 22 నుంచి మూడు రోజుల పాటు సీపీఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షతన జరిగాయి. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ సమావే శాలకు రాష్ట్ర సమితి సభ్యులు, ఆహ్వానితులు మొత్తం 124 మంది హాజరయ్యారు. కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికపై, పార్టీ నిర్మాణంపై విస్తృతంగా జరిగిన చర్చల్లో వివిధ జిల్లాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. రాజకీయ, సామాజిక అంశాలపై సమావేశంలో సభ్యులు చర్చించి పలు తీర్మా నాలు ఆమోదించారు. భవిష్యత్ రాజకీయ కార్యాచర ణను నిర్ణయించారు. ఈ నెల 22న పార్టీ పతా కాన్ని సీపీఐ జాతీయ ప్రధానకార్యదర్శి డి.రాజా ఆవిష్కరించి సమావేశాలను ప్రారంభించారు. సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్య వర్గ సభ్యు లు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ జాతీయ సమితి సభ్యులు వల్లా వెంకట రెడ్డి జాతీయ, రాష్ట్ర రాజకీ య పరిస్థితులు, పరిణామాలు, పార్టీ నిర్మాణం, విస్తరణ, పటిష్టం చేయడం తదితర అంశాలపై తమ సందేశాలిచ్చారు. ఈ సమావేశాలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు తక్కెళ్ల పల్లి శ్రీనివాస్, కలవేణ శంకర్, వి.ఎస్. బోస్, ఎన్. బాలమల్లేష్, ఇ.టి.నరసింహా, ఎం. బాలనరసింహా పాల్గొన్నారు.

## రైతుబంధు ద్వారా రూ.72 వేల కోట్ల సహాయం

**నవతెలంగాణ-శాయంపేట**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ రైతుబంధు పథకాన్ని 2018 నుండి 11 విడుతలుగా 72 వేల 910 కోట్ల రూపాయల పెట్టుబడి సహాయాన్ని రైతులకు అందజేశారని మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శనివారం కాంగ్రెస్ నాయకులు విసిరిన సవాల్ కు ప్రతి సవాల్ గా బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, అమ్మ అశోక్, అరికిల్ల దేవయ్య, వెంకట్, కూతాటి రమేష్ పాల్గొన్నారు.

## పంట రుణమాఫీ ఖాయం

**నవతెలంగాణ-ఆత్మకూరు**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో విస్మరించదు రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేసి తీరుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ కమలాపురం రమేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఉనికి కోసమే పాకు లాడుతున్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజాదరణ పెరగడంతో ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.



## నోవా అగ్రి గ్రూప్ ప్రొడక్ట్స్‌పై అవగాహన సదస్సు




**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

నోవా అగ్రో గ్రూప్ అగ్రి ప్రొడక్ట్స్‌పై డీలర్లకు అవగాహన సదస్సును హనుమకొండ నయీమ్ నగర్ లోని ప్రెసిడెంట్ దాబాలో అయ్యప్ప ఆగ్రో ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నోవా అగ్రి గ్రూప్ డైరెక్టర్ రాజేష్, ఎస్ఎంఎం సౌత్ హర్షవర్ధన్, జోనల్ మేనేజర్ ప్రశాంత్, రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్‌లు పాల్గొన్న ఈ సమావేశంలో అయ్యప్ప ఆగ్రో నిర్వాహకులు పీ.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నోవా అగ్రి గ్రూప్ వారి ఆధ్వర్యం లోని ప్రొడక్ట్స్ పనితీరును ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న 200 మంది డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. నోవా అగ్రి ప్రొడక్ట్స్ వాడటం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 200 మంది డీలర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో సమన్వయంతో పని చేయాలి

- **పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి**




**నవతెలంగాణ-పరకాల**

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ అభివృద్ధి పనుల్లో అధికారులు, స్థానిక పాలక వర్గంతో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులు, స్థానిక పాలకవర్గ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించరాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ నిధుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అందుకు అనుగుణంగా పరకాల మున్సిపాలిటీకి నూతన అభివృద్ధి పనులకు నిధులు తీసుకొస్తానని అందుకు అధికారులు, స్థానిక కౌన్సిలర్లు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిలర్లతో ప్రత్యేకంగా వార్డుల అభివృద్ధి గురించి అడగగా స్థానిక 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి మాట్లాడుతూ తొమ్మిదవ వార్డు పరిధిలోని స్థానిక సమస్యలపై దృష్టిపెట్టేలా చొరవచూపాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వచ్చేలా చూడాలని, వార్డు పరిధిలోని ప్రతి వీధిలో డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలతో పాటు విద్యుత్ సౌకర్యాలను, సీసీ రోడ్లను ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనితరామ కృష్ణ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధిపై ఎమ్మెల్యేకు ప్రకాష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వైస్ చైర్మన్ రేగురి జైపాల్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పీఆర్ అధికారులు, ఉపాధ్యాయులతో సమీక్ష**

పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ప్రభుత్వ అధ్యాపకులు ఉపాధ్యాయులతో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పట్టణ మండల అభివృద్ధికి సమన్వయంతో విధులు నిర్వర్తించినప్పుడే అభివద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు మండల పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాలల అభివద్ధికి కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు విద్యార్థుల పురోగతిని సాధించేందుకు కషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధికోసమే రుణమాఫీపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

- **ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
- **టీఎస్ కో-ఆపరేటివ్ అపెక్స్‌బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**



**నవతెలంగాణ-నయీంనగర్**

రాజకీయ లబ్ధికోసం బిఆర్ఎస్ పార్టీ రుణమాఫి మీద లేని పోనీ అపోహలు సృష్టించి రైతులను ఆందోళనకు గురిచేస్తుందనీ, అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ చేసి తీరుతామని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ,మొన్నటి వరకు అధికారంలో ఉండి రైతు సమస్యల పైన ఏమాత్రం పట్టింపు లేని బిఆర్ఎస్ నాయకులు ఈరోజు రోడ్లమీదకు వచ్చి ధర్నా చేయడం సిగ్గుచేటని, దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకునీ రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని, ప్రజల ఆశీస్సులతో అధికారంలో వచ్చాక 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రుణమాఫీ కోసం 31 వేల కోట్లు ఆమోదింపజేసి రుణమాఫీ జీవో తీసుకురావడం జరిగిందని అన్నారు. జూలై 18 న ఒక లక్ష వరకు, జూలై 30న లక్షన్నర వరకు ,ఆగస్టు 15న 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, కేవలం 27 రోజులలోనే దాదాపు 22 లక్షల మంది రైతులకు దాదాపు 18 వేల కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని ,తెలంగాణ చరిత్రలోనే ఇది మొదటిసారి అని అన్నారు.ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ మీద అనవసరమైన నిందలు వేస్తుందని,మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలు తెలిసి కూడా ఏమీ పట్టనట్టుగా ఉండి ఈరోజు మీరు రోడ్లమీదకి వచ్చి ధర్నాలు చేయడం ఆస్యస్పదంగా ఉందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పి, అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏకకాలంలో రుణమాఫీ చేసిన దాఖలాలు లేవు,సాంకేతిక కారణాలతో రుణమాఫీ కొంతమేరకు ఆగడం జరిగిందని, ఆధార్ కార్డు తప్పులు ,బ్యాంకు వివరాలు సరిగా లేనటువంటి కారణాలతో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడ్డాయని,రుణ మాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న పరిగణలకు తీసుకొని రైతుల కోసం ప్రతి మండలంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,రుణమాఫి కానీ రైతులు మండల అగ్రికల్చర్ ఆఫీసులలో దరఖాస్తు చేసుకుంటే ఖచ్చితంగా వారికి కూడా రుణమాఫీ అయ్యేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మి రైతులు ఎవరు ఆందోళనకు గురి కావద్దని,ఇది రైతు ప్రభుత్వం రైతుల క్షేమం కోరే ప్రభుత్వం అన్నారు.

# ఎస్‌వీఎస్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం






- **ఇంజనీరింగ్ విద్య ప్రాముఖ్యతను వివరించిన అతిథులు**
- **ఇంజనీరింగ్ విద్యకు బెస్ట్ ఛాయిస్ ఎస్‌వీఎస్**
- **టెక్ట్ ఆప్టిమా సీఈఓ ప్రమోద్ చాడ, ఇంటలెక్ట్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్**

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హన్మకొండ భీమారంలోని ఎస్వీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరంలో చేరిన ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంజనీరింగ్ విద్యదాని ప్రాముఖ్యత, ఉద్యోగ అవకాశాల గురించి వివరించడంతోపాటుగా విద్యార్థులు సమయం వృథా చేయకుండా నైపుణ్యాలను పెంపొందించుకొని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని డాక్టర్ ఎర్రబెల్లి తిరుమలరావు వి ద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన టెక్ట్ ఆప్టిమా సీఈఓ ప్రమోద్ చాడ మాట్లాడుతూ రానున్న రోజులలో సా ఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలో వచ్చే మార్పులకు అనుకూలంగా విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని తెలిపారు. విశిష్ట అతిథి ఇంటలెక్ట్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్ మాట్లాడుతూ డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచాన్ని శాసిస్తుందని, సబ్జెక్ట్ చదవడంకన్నా, నేర్చుకోవడం ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు రోజులో గంట ఇంగ్లీష్ నేర్చుకోవడం పైన దృష్టి పెట్టాలని ఇంగ్లీష్ నేర్చుకున్నట్లయితే ప్రపంచంతో కమ్యూనికేట్ కావచ్చు అని తెలిపారు. ఈ నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యార్థి జీవితంలో సోషల్ మీడియాకు, మొబైల్స్‌కు దూరంగా ఉండి లక్ష్యం వైపు దృష్టి పెట్టి చదవగలిగితే భవిష్యత్తులో విజయం సాధించవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి : అకుట్



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల సంఖ్య తగ్గిపోతుందని ఇంకా కొన్ని రోజులయితే విశ్వ విద్యాలయాలు అధ్యాపకులు లేని కళాశాలలు లాగా తయారయ్యే పరిస్థితి అవుతుందని వెంటనే యూనివర్సిటీ టీచర్ల పదవీవిరమణ వయస్సును 60 నుండి 65కు పెంచి నూతన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేసేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ఆఫ్‌కాకతీయ యూనివర్శిటీ టీచర్స్ బాధ్యులు ఆకుట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ టీ. శ్రీనివాస్, డాక్టర్ మామిడాల ఇస్తారి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ బ్రహ్మేశ్వరీలు హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని, ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి పొన్నం ప్రభాకర్లకు కలిసి వినతిపత్రాలు సమర్పించారు. పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచిన ట్లయితే సుమారు141మంది సీనియర్ ప్రొఫెసర్లను కొనసాగించవచ్చని, తద్వారా విద్యా, పరిపాలనా విషయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సేవలందించడం, మార్గనిర్దేశం చేసే విధంగా ఉంటుందని అన్నారు.

హెచ్ఆర్‌డీ యూజీసీ నిబంధనల ప్రకారం విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 60 నుండి 65 సంవత్సరాలకు పెం చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



**నవతెలంగాణ-నడికూడ**

మండలంలోని నార్లపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొర వెల్లి సదానందం, గౌడ సంఘం నాయకులు ఓనగోని చంద్ర మౌళి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నార్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు శనిగరపు వీరేశలింగం, ఈర్ల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓనగోని సంతోష్, నాగపురి సారంగ పాణి, కొత్తపెల్లి రమేష్, ఓనగోని రామకృష్ణ, సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టిసారించాలి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా**



**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టిసారించి వాటిని సాధించే వరకు విశ్రమించవద్దని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. ఎన్ఐటి ఆడిటోరియంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ఐదురోజుల ఇండక్షన్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. తాను ఇంజినీరింగ్ చదివినప్పటి నుంచి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు చాలా మార్పు వచ్చిందన్నారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు జ్ఞాపకాలను ఏర్పరచుకోవాలని, తమకున్న లక్ష్యాలపై దృష్టిపెట్టాలని సూచించారు. గతనాలుగు రోజులుగా క్యాంపస్ లోని లైబ్రరీ, హెల్త్‌సెంటర్, క్లబ్‌ల, విద్యా నియమాలు, నిబంధనలను విద్యార్థులకు పరిచయం చేశారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య బృందం మాట్లాడుతూ ఇన్‌స్టిట్యూట్‌లోని వనరులపై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడానికి ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది అన్నారు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని వారు ప్రోగ్రామ్ నుండి ఖచ్చితంగా ప్రయోజనం పొందుతారన్నారు. ఐదురోజులపాటు జరిగిన ఈ ఇండక్షన్ కార్యక్రమంలో దాదాపు 1100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి సంబరాలు



**నవతెలంగాణ-నయీంనగర్**

హన్మకొండలోని ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో విద్యార్థులు శ్రీకృష్ణ, గోపిక వేషాధరణలో ఆకట్టుకున్నారు, ఉట్టికొట్టే వేడుకల్లో కూడా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మాడుగుల రాజిరెడ్డి, కరస్పాండెంట్ మాడుగులహరితరెడ్డి, టీచర్స్, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఏకశిల'లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హన్మకొండ కెయుసి రోడ్‌నందు గల ఏకశిల హైస్కూల్‌లో ఆబాల గోపాలాన్ని అలరించే చిన్నికృష్ణయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రతీ సంవత్సరం శ్రావణమాసం కృష్ణపక్షం అష్టమితిథి రోజు వచ్చే ఈ కష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణతో చాలా అందంగా ముస్తాబైవచ్చి, గోకులాన్ని తలపించే విధంగా పాటలు నృత్యాలు చేస్తూ అలరించారు. ముఖ్యంగా 'ఉట్టి కొట్టడం' కార్యక్రమం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి విద్యార్థులను అభినందిస్తూ రాబోయే తరాలకు భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలు, వేడుకలు, పర్వదినాలు వారసత్వంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీకృష్ణుడు ఉపదేశించిన గీతా సారం జీవితానికి సరిపడే విలువలెన్నో అందిస్తుందని పిల్లలకు వివరించారు. రాబోయే కృష్ణాష్టమి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి ఉపాధ్యాయులు స్వప్న, కల్పన, స్వాతి, సుమలత, మమత, వేణుగోపాలస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై చిత్తశుద్ధి ఏదీ ? : చల్లా

- **రైతుల పోరు ధర్నాలో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే**



**నవతెలంగాణ-ఆత్మకూరు**

రుణమాఫీపై కాంగ్రెస్ ప్ర భుత్వం రైతులను మోసం చేసిందని, రాష్ట్రంలో సగం మందికి కూడా రుణమాఫీ చేయకపో వడం సర్కారు చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతున్నదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రుణమాఫీపై ప్రభుత్వంలోని మంత్రులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ పద్ధతి మార్చుకోవాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చే యాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు రైతుల మీద మీకు ప్రేమ ఉంటే సొసైటీలు, బ్యాంకులలో పర్యటించి ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారో.. ఇంకా ఎంతమందికి చేయాలో లెక్కలు తీయాలని సవాల్‌విసిరారు. ఆత్మకూరు సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయని అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, రేవూరి సుధాకర్‌రెడ్డి, గండు రాము, కాగితాల శంకర్,జాకీర్ అలీ, పాపాని రవీందర్, అంకూష్, మచ్చిక యాదగిరి, కమల-రాజేశ్వరరావు, రంపాసి మనోహర్, అర్షం బలరాం ,మాదాసి అన్నపూర్ణ- రాజు, షేక్ హుస్సేన్- రజీయాబి, విశ్వేశ్వర్ రెడ్డి, బాసబోయిన సాగర్, నత్తి కోర్నెల్ తదితరులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

# జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం ఆగస్టు 25, 2024 | www.navatelangana.com


## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో జన సమర్ధ ప్రదేశాల్లో తప్పక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్, మెడికల్ కాలేజీ తో పాటు పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాల అదుపుతో పాటు, నేరస్తులను గుర్తించేందుకు ఎంతగానో దోహద పడతాయన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా 24 గంటలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇల్లు, ఆఫీసు, ముఖ్య కార్యాలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇలా చేయడం ద్వారా భద్రతా, నిఘా పెంచుకోవచ్చన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం అవరమన్నారు. ఆయన వెంట భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు ఉన్నారు.

## ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు ప్రభుత్వ విధివిధానాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రైవేట్ ఆస్పత్రులు పాటించాల్సిన నియమనిబంధనల గురించి జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు, వైద్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రికి సంబంధించిన వివరాలు తెలుగు, ఇంగ్లీష్ భాషలలో వైద్య సేవలకు వసూలు చేయు ధరల పట్టిక, వైద్య సిబ్బంది వివరాలు, టెస్టుల వివరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.. ఐఈసి ద్వారా అందించే పోస్టర్‌ను ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేయాలన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టవ్యతిరేకమని, చేయకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సంబంధించిన వివరాలు కేసు షీట్ లో నమోదు చేయాలన్నారు. ప్రసూతి, చిన్నారుల వైద్య సేవల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల గురించి ప్రస్తావిస్తూ డెంగీ, మలేరియా, టిబి వ్యాధి గ్రస్తుల రికార్డులను నమోదు చేసి నివేదిక ప్రభుత్వానికి అందించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రభుత్వ ప్రైవేట్ వైద్యులు సేవా దక్పథంతో పని చేయాలని సూచించారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల నిర్ధారణ పరీక్షలు కేవలం రక్తపరీక్షలు, ర్యాపిడ్ టెస్ట్ ద్వారా కాకుండా జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన టీ హబ్ లో ఎలిశా టెస్ట్ ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయాలని తెలిపారు. ప్రభుత్వం డెంగీ కేసులల్లో తప్పుడు నివేదికలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని ఖచ్చితంగా డెంగీ నిర్ధారణ జరిగితే స్థానిక పంచాయితీ, మున్సిపల్, వైద్యాధికారులకు సమాచారం అందించాలన్నారు. వ్యాధి నిర్ధారణ ఆధారంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, కమ్యూనిటీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధి వ్యాప్తి జరుగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ అధికారులు ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేస్తారని, తనిఖీలో నిబంధనలు ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ జరిగితే ఆస్పత్రులను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ఆస్పత్రులను తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీలో వైద్య సేవల ధరల పట్టిక, చికిత్స పొందిన వ్యక్తుల కేసు షీట్‌లను పరిశీలించాలని సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 27 న జరిగే గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లోఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఘనపురం మండలం కోటగుళ్ళు గణపేశ్వరాలయానికి వస్తున్నారని తెలిపారు. పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు వారికి కేటాయించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి దేవాలయ పరిసరాలు పరిశుభ్రం చేయాలని డిపిఓ కు సూచించారు. అన్ని శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రహదారులలో గుంతలు లేకుండా మరమ్మత్తులు నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బందికి పాసుల జారీ చేస్తామని, పాస్‌లు లేకపోతే అనుమతించరని, ప్రతి ఒక్కరు వివిపి ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఉంటుందని, విధులు నిర్వహించే సిబ్బంది తప్పని సరిగా పాస్‌లు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో డిపిఓ నారాయణరావు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, సిపిఓ శామ్యూల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్, డిఎస్పీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో సవరణలకు అవకాశం



### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఓటర్ల జాబితాలో సవరణల కోసం ఎన్నికల సంఘం ఓటర్లకు అవకాశాన్ని కల్పించిందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితాలో సవరణలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అక్టోబర్ 29 నాడు సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆరోజు నుండి నవంబర్ 28 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు జనవరి 1, 2025 అర్హత తేదీ అని పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితాను జనవరి 6, 2025 నాడు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణల కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌వోలకు సహకరించాలని కోరారు.. ఈసమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిటిలు అబ్బాస్, ఇమామ్, ఆర్ఐ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పేదింట్లో.. సన్న బియ్యం..!

### ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు
### దళారుల వ్యాపారానికి గండి

నవతెలంగాణ-మల్హర్‌రావు:



ధర ఘాతానికి విలవిలాడుతున్న సామాన్య జనానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గోధుమలు పంపిణీ చేస్తామని ప్రకటించడంతోపాటు వారికి ఉరట కలగనుంది. అంగన్‌వాడీలకు, హాస్టళ్లకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని జనవరి నుంచి చౌకధరల దుకాణాల ద్వారా ఆహార భద్రతా కార్డుదారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రజాపంపిణీ బియ్యం అక్రమాలకు చెక్ పడనుంది. ఇప్పటి వరకు దొడ్డురకం బియ్యాన్ని సరఫరా చేస్తుండగా, నిరుపేదలు, లబ్ధిదారులు దొడ్డుబియ్యం తినేందుకు ఇష్టపడటం లేదు. పిండి వంటలకు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారులు కిలో రూ.10కి వ్యాపారులకు విక్రయిస్తుండగా వారు లారీల్లో లిక్కర్ కంపెనీల వారికి పోర్ట్ నుంచి విదేశాలకు తరలిస్తున్నారు. దొడ్డురకం బియ్యం అమ్ముకుని సన్నరకం బియ్యాన్ని కిలో రూ.40 నుంచి రూ.50 వరకు ఖర్చు చేసి కొనుగోలు చేసి లబ్ధి దారులు తింటున్నారు. రేషన్ దుకాణాలకు ప్రస్తుతం ఇస్తున్న దొడ్డురకం బియ్యం స్థానంలో సన్నరకం బియ్యాన్ని సరఫరా చేసేందుకు గాను అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని పౌర తసరఫరాల అధికారులు చెబుతున్నారు.

### రేషన్ వ్యాపారులకు గండి..

రేషన్ వ్యాపారుల దందాకు చెక్ పడే అవకాశం ఉంది. ఇకపై ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సన్న బియ్యాన్ని విక్రయించడానికి లబ్ధిదారులు ఇష్టపడరు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రాంతాల్లో సన్నబియ్యం పంపిణీ లబ్ధిదారులు వాటిని విక్రయించకుండా వండుకొని తిన్నారు. దళారుల వ్యాపారానికి కొన్నాళ్ళు గండి పడనుంది. మండలంలో 15 గ్రామపంచాయతీల పరిధిలో 22 రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 19 రేషన్ దుకాణాలు ఉన్నాయి. 8,906 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో ఏఎస్ఎస్ కార్డులు 1,385, ఎస్ఎస్పీ కార్డులు 7521 ఉన్నాయి. అన్ని గ్రామాల్లో కలిసి యూనిట్లు 24,700 ఉండగా ప్రతినెలా 3,99,035 మెట్రిక్ టన్నుల బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు.

## ఎంజీఎం హైస్కూల్‌లో గోకులాష్టమి వేడుకలు


నవతెలంగాణ-గణపురం



చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్‌లో హి ందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుని జన్మ దినం శ్రావణమాసం కృష్ణపక్షంలో వచ్చే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శని వారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులను కన్నయ్య రూపంలో, గోపికల వేషధారణతో చిన్నతనంలో కృష్ణుడు అల్లరి పిడుగుగా, వెన్నదొంగగా, ఉట్టికొట్టే విధానం, చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని తెలిపిన తీరును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవి విద్యోదయా విద్యాలయంలో..ఘనంగా శ్రీ కష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు.



మండలంలో కొయ్యూర్ గ్రామంలోని దేవి విద్యోదయా విద్యాలయం ప్రయివేటు పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ కె.రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు సష్టి స్థితి కారుడైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని "కష్ణాష్టమి"గా వేడుక చేసుకుంటామని, శ్రావణ బహుళ అష్టమి రాత్రి రోహిణీ నక్షత్రంలో శ్రీకష్ణుడు జన్మించినట్లుగా పేర్కొన్నారు. కృష్ణాష్టమిని "గోకులాష్టమి", "అష్టమి రోహిణి", "శ్రీకష్ణ జన్మాష్టమి", "శ్రీకష్ణ జయంతి", "శ్రీ జయంతి", "సాతం ఆతం", "జన్మాష్టమి" - ఇలా రకరకాలుగా వ్యవహరిస్తారని తెలిపారు. చిన్నారులు కృష్ణుని వేషధారణలో పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని..

### మనస్థాపంతోఉరి వేసుకుని యువతీ ఆత్మహత్య
### మృతురాలు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన బటికే కోమల (25) శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు చేసుకుంది మృతురాలు తండ్రి బటికే సంపత్ తెలిపిన వివరాల ప్రకారం చిన్న కూతురు అయిన బటికే కోమల డిగ్రీ పూర్తి చేసుకొని తల్లి తండ్రుల తోనే ఉంటుంది. గత 3 సంవత్సరాల క్రితం కోమలకు పెళ్లి సంబంధం చూడగా వరపూజ తర్వాత తనకు ఇష్టం లేదని చెప్పగా తన తల్లితండ్రులు ఆసంబంధంను వదిలి వేశారు. తరువాత కోమల పెళ్లికి ఒప్పుకోగా పోచారం గ్రామానికి చెందిన పోతరాజు శివతో పెళ్లి నిశ్చయించి అందరూ పెళ్లి పత్రికలు పంచుతు మిగతా పెళ్లి పనులలో నిమగ్నమై ఉండగా శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయములో ఈ పెళ్లి కూడా ఇష్టం లేని కోమల ఇంట్లో తలుపులు మూసి వేసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని రోధిస్తూ తెలిపారు. మృతురాల తండ్రి బటికే సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రేఖ అశోక్ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం
### సూపరింటెండెంట్ గంట చంద్రశేఖర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని మహ దేవ్‌పూర్ సామాజిక ప్రభుత్వ ఆ స్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చం ద్రశేఖర్ అన్నారు. శనివారం ప్ర భుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో దోమల లార్వా వృద్ధి చెందే ప్రదేశాలను సకాలంలో గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు ప్రధానంగా దోమల ద్వారా ప్రభలుతాయని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాన్నారు. ముఖ్యంగా ఉపయోగంలో లేని పడవేసిన తొట్లు, డబ్బాలు, కూలర్లు టైర్లు, కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి చెందుతాయని వాటిని తొలగించాలి చెత్తా చెదారం లేకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని, ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడిన ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రతీ రోజూ ఆసుపత్రికి 200మంది అవుట్ పేషెంట్లు, 25 నుండి 30 మంది ఇన్ పేషెంట్లు ఉంటున్నారని, ఐదు మండలాల నుండే కాకుండా మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి రోగులు వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మానవత్వంతో సేవలందిస్తున్నారన్నారు. ఆస్పత్రిలో సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర మంత్రి, ఆస్పత్రి చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు పరిష్కరించే దిశగా ముందుకు తీసుకెళ్తామనిన్నారు. .

## విద్యార్థులకు స్టేషనరీ డిక్షనరీలు పంపిణీ..

నవతెలంగాణ-చిట్యాల:



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సిరి జువెలరీ పెరల్స్ హైదరాబాద్, కరీంనగర్, హనుమకొండ వారి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు స్టేషనరీ. డిక్షనరీలు అందజేశారు. ఆసంస్థ పిల్లలు శానం శివ పుట్టినరోజు సందర్భంగా దంపతులు శివ-ఉమాలు హాజరై మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు అలాగే తిరుమలాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్, ప్యాడ్స్ డిక్షనరీలు పీఎస్ పాఠశాలలో ప్లేట్స్, వాటర్ బాటిట్స్, ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సెకండ్ ఎస్ఐ .శఖాహన్, మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్. హెచ్ఎంలు రఘుపతి. దేవేం దర్‌రెడ్డి, డాక్టర్ అఖిల, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, నీలి మరెడ్డి. శ్రీనివాస్, సదయ్య. అమ్మ పాఠశాల చైర్మన్ చిదిరాల సరోజన, తోట శ్రీకాంత్, ఆకుల రాజు, తోట నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ కేవశస్వామి ఆలయంలో..

### అభిషేకాలు.. అష్టోత్తర పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలం సూరారం శ్రీశివ కేశవ స్వామి దేవాలయం లో శనివారం గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామికి చందన అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీమందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో సూరారం హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు సత్య నారాయణ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.





## ఏరియా ఆస్పత్రి సిబ్బంది సమస్యలు తీర్చాలి

### సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-కోల్ బెల్ట్ :

ఏరియా ఆస్పత్రి సిబ్బంది, కార్మికుల సమస్యలు తీర్చాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిలో, కేటికె 5 ఇంక్లైన్ గనిలో కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య కరపత్రాలు పంచుతూ కార్మికులతో మమేకమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల సీఎం పిఎఫ్ చిట్టీలు ఆన్‌లైన్ పేరుతో గత రెండు సంవత్సరాలుగా పంపిణీ చేయడం లేదని, సరైన విధానం కాదని వెంటనే ఆన్‌లైన్ చేసి, తప్పులు సరిచేసి సీఎం పిఎఫ్ చిట్టీలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అసలు ఆన్‌లైన్ గురించి కార్మికులకు పూర్తిస్థాయిలో యాజమాన్యం సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు . గత ఆర్థిక సంవత్సరం లాభాలు తెలియజేయడంలో ఇంత జాప్యం ఎందుకు చేస్తున్నారో తెలియడం లేదని, వెంటనే లాభాలను చెప్పి 35శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని, గెలిచిన సంఘం గుర్తింపు పత్రం తీసుకొని స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, లేదంటే అన్ని సంఘాలను యాజమాన్యం అధికారికంగా సమావేశాలకు పిలిచి దీర్ఘకాలిక సమస్యలైన సొంతింటి కల, కోలిండియాలో అమలు చేస్తున్న అలవెన్స్ లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏరియా ఆస్పత్రిలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఉమా, కేటీకే -5 ఇంక్లైన్ లో ఏసుబాబు , శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కుందురుపల్లి గ్రామ శివా రులోని 1189/5 సర్వే నెం బర్‌గల సుమారు రెం డెకరాల భూమిని ఓపార్టీ నా యకుడు అధికారులతో కుమ్మక్కై, నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నాడని బాధితులు నంగవత్ సుశీల, లావుడ్య ప్రమీలతోపాటు రఘునాయక్‌లు ఆరోపించారు. శనివారం కుం దురుపల్లి గ్రామంలో స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1189/5 సర్వే నంబర్ల సాగుభూమిలో 60 సంవత్సరాల నుంచి సాగుచేస్తు కాస్తులో ఉన్నాము. మాకు వారసత్వంగా వచ్చిన భూమి కారణంగా అన్ని హక్కులు పత్రాలు కలిగి ఉన్నామని, అయితే స్థానిక ప్రజా ప్రతినిధి ఆభూమి మీద కన్నేసి 1969లో కబ్జాదారుడు, 1189/15, 16,17,18 నెంబర్లతో తండ్రి కొనుగోలు చేసినట్లు నకిలీ పత్రం సృష్టించాడన్నారు. అయితే 1992లో ములుగు సబ్ డివిజన్ అయిందన్నారు. ములుగు సబ్ డివిజన్ అయిన తర్వాతనే సర్వే నంబర్లకు బైనంబర్లు కేటాయించారని తెలిపారు. 1969లో ఏలా కొనుగోలు చేసినట్లు అని అధికారులను ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు. ఈ విషయమై ఆర్టీఐ వేసిన అధికారులు సమాదానం ఇవ్వడం లేదన్నారు. కబ్జాదారులు తప్పుడు సర్వే నెంబర్లకు బై నంబర్లు కేటాయించారని తెలిపారు. 1969లో ఏలా కొనుగోలు చేసినట్లు అని అధికారులను ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు. ఈ విషయమై ఆర్టీఐ వేసిన అధికారులు సమాదానం ఇవ్వడం లేదన్నారు. కబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టులను తప్పు దోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. అధికారులు 60 సంవత్సాలనుంచి రికార్డులను పరిశీలించి కోర్టుకు సరైన పత్రాలు అందించి కబ్జాదారుని పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ సంచాలకులుగా శ్రీపాల్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ డివిజన్ నూతన వ్యవసాయ సహాయ సంచాలకులుగా కె.శ్రీపాల్ శనివారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేసిన వ్యవసాయ సహాయ సంచలకుల ఆర్‌కే.శ్రీనివాస్ రాజు నిజామాబాద్ జిల్లా భీంగల్‌కు బదిలీ కాగా ములుగు జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న శ్రీపాల్ మహదేవ్‌పూర్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులుగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఏడిఎ ఆర్కే శ్రీనివాసరాజు, ఏఈవోలు ధర్మేంద్ర, సూరారం కాళేశ్వరం, ఏఈవోలు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలు విజయవంతం చేయాలి..

### అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



యాదవుల ఆరాధ్యదైవంగా కొలిచే శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఈనెల 26న సోమవారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించునట్లుగా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు యాదండ్ల రామన్నయాదవ్, బోయిని రాజయ్యయాదవ్, సిద్ధి లింగమూర్తి యాదవ్, కోడారి చినమల్లన్న యాదవ్, పచ్చిక మల్లేష్ యాదవ్, యాదండ్ల రవియాదవ్‌లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఈ౯ందర్భంగా శనివారం కొయ్యూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీకృష్ణాష్ణ ష్టమి కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, యాదవులంతా అత్యధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాళేశ్వర శ్రీముక్తీశ్వర దేవస్థానానికి సమకూరిన ఆదాయం రూ.లక్ష 90 వేలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా కాలసర్ప దోష పూజలు, అభిషేకాలు శని త్రయోదశ పూజ వలన శనివారం ఒక్కరోజునే రూ.ఒక లక్ష 90 వేల ఆదాయం సమకూర్చిందని దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు, అదేవిధంగా పూజారులను నియమించినట్లు ఆయన తెలిపారు.

## హిందు ఉపాధ్యాయులపై జరిగిన దాడులపై టీపీయూస్ నిరసన...

నవతెలంగాణ-రేగొండ

బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికి హిందువులపై జరిగే దాడులు ఆగకపోవడాన్ని ఖండిస్తున్నట్లు టీపీయూస్ జిల్లా అధ్యక్షులు ములుకల్ల తిరుపతి తెలిపారు. శనివారం టీపీయూఎస్ రేగొండ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తమ నిరసనను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పడిదల భాస్కర్‌రావు, జిల్లా, మండల తపస్ నాయకులు విజయ్ మార్, బాపురెడ్డి, శ్రీలత, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నవతెలంగాణ-బచ్చన్నపేట**




మండలంలోని చిన్నరాంచెర్ల మొండికుంట స్టేజ్ వద్దగల బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, ఉట్టికొట్టే కార్యక్రమాలు, శ్లోకపఠన, మ్యూజికల్ చైర్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రెవరెండ్ ఫాదర్ వై.బాల శ్రీకృష్ణుని జన్మవిశిష్టతను, గీత సారాంశం విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ జెడ్పీటీసీ పరామర్శ

**నవతెలంగాణ-లింగాలఘణపురం**



మండలంలోని చీటూరు లో గడ్డం మల్లయ్య, చిల్పూరం చెంద్రయ్య, ఐల యాదయ్యలు ఇటీవల మృతిచెందగా శనివారం మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి రూ. 5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. నోముల శ్రీశాంత్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, నకిర్త మల్లయ్య , ఎదులకంటి మహేందర్‌రెడ్డి, పసుల ఎల్లయ్య, పసుల్ మని, మల్కాపురం రవి, రాజు, ఎల్లయ్య, యాకుబ్, సురేష్, క్రాంతి, గడ్డం మనోజ్, సవిల్ల సోమయ్య, ఐలయ్య తదితరులు ఉన్నారు.

## రైల్వేఅండర్‌లో గుంతల పూడ్చివేత

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



మండల కేంద్రంలో రైల్వే అండర్‌లో లెవెల్ గ్రౌండ్‌లో గుంతలమయమైన రోడ్డును సీఐ జి.వేణు శనివారం పూడ్చివేయించారు. ఇటీవల కాస్త గుంతలు ఏర్పడగా, గమనించిన సీఐ ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా గుంతల్ని పూడ్చివేయించటంతో ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుళ్లు, జీపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల దొంగ అరెస్ట్

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

వాహనాల దొంగను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ వాహన తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టీవీఎస్ వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా పట్టుకుని విచారించడంతో చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన షేక్ ఖయ్యూం అని ఈనెల 21న బచ్చన్నపేటలోని ఎస్‌వీ గార్డెన్‌లో వివాహం జరుగుతున్న క్రమంలో టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించినట్లు వెల్లడించగా అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు.

## కొత్తూరుజెండాలో అంతర్గత సీసీ డ్రైన్ నిర్మాణం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 5వవార్డు కొత్తూరు జెండాలో రూ.40 లక్షలతో అంతర్గతరోడ్ల నిర్మాణం, సీసీ డ్రైన్, రోడ్డు మరమ్మత్తుల నిర్మాణ పనులకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక కాలనీ వాసులతో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో ప్రజల సహకారం ఉండాలని, రోడ్డు పనులకు అటకం లేకుండా చూడాలని కోరారు. శంకుస్థాపన చేసిన పనులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. వార్డులో నీళ్ల సమస్య ఉందని మహిళలు తెలియజేయడంతో వెంటనే తక్షణ మరమ్మత్తులకు నిధులను కేటాయించారు. అనంతరం వార్డులో ఉన్న పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ విద్యాసాగర్, నల్లబోలు సతీష్, డివిజన్ అధ్యక్షురాలు స్రవంతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి, ముప్పిడి శ్రవణ్, సతీష్, కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, సురేష్, వేణు, రమేష్, వెంకటేశ్వర్లు, బంక రాకేష్, రాకేష్, సత్యనారాయణ, ప్రశాంత్, శుభాష్, అధికారులు పాల్గొన్నారు.

## నవోదయలో కృష్ణాష్టమి వేడుకలు

**నవతెలంగాణ-శాయంపేట**



మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణుని వేషధారణలో కార్తీక్, రిత్విక్ నేహన్స్, భేష్ కుమార్, గోపిక వేషధారణలో శాన్వి, వినయని వేషధారణలో అలరించారు. ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవోదయ పాఠశాల డైరెక్టర్ మామిడి. అనురాధ, కరస్పాండెంట్ పథ్వి, ఉపాధ్యాయులు శివకుమార్, వెంకట్, రాజేందర్, సందీప్, స్వాతి, ప్రసూన, మాధవి, విద్యా, జయ, సంధ్య, జోష్న, మౌనిక, సౌమ్య పాల్గొన్నారు.

**వేలేరు :** మండల కేంద్రం వేలేరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేలేరు, ఎర్రబెల్లి పాఠశాలలతో పాటు వివిధ పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీఎస్ వేలేరు, ఎర్రబెల్లి పాఠశాలల్లో హెచ్ఎంలు లీలాబాయి, చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులను రాధాకృష్ణుడు, గోపికల వేషధారణతో అలంకరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా శ్రీకాంత్

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**



జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎల్కతుర్తి మండలం దామెరకు చెందిన మంతుర్తి శ్రీకాంత్ యాదవ్‌ను జాతీయ బీసీ సం క్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు, శ్రీకాంత్ యాదవ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు బట్టి శ్యామ్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించి నాకు ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు నాయిని సరస్వతి జగ్గీ రాజ్ కుమార్, చిరంజీవిలకు, కృతజ్ఞతలు తెలిపారు.

## వికాస్ మాస్టర్‌జీ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

వికాస్ మాస్టర్జీ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం రెడ్డికాలనీ నందు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగి వాణి కృష్ణాష్టమి వేడుకలను ఉట్టికొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జగద్గురు కృష్ణుని బోధనలు లీలలు అనంతం అని ఈ రోజుల్లో చాలా కార్పొరేట్ కంపెనీలలో గీతా బోధనలు వాటి సారాంశాన్ని మేనేజ్మెంట్ టెక్నిక్స్‌గామార్చి మనకు గల స్ట్రెస్‌ను, మేనేజ్మెంట్ మెళుకువలను నేర్పుతున్నారు అది కృష్ణుని గొప్పతనమన్నారు. కృష్ణుని వేషధారణలో బాలురు, బాలికలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్స్ కో-ఆర్డినేటర్ సరళ, హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ సంయుక్త , ఏవో కక్కెర్ల నాగరాజు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**నవతెలంగాణ-జనగామ**



అంగన్వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి, ఫతేషాపూర్ గ్రామపంచాయతీల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలోని కిచెన్ ఏరియా, ఫ్లోరింగ్, గోడలపై బొమ్మల పెయింటింగ్, ప్రహరీ గోడ, తాగునీరు, టాయిలెట్స్ తదితరాల వంటి పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసి, బాల్య దశలోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యేవిధంగా, ఒత్తిడి లేని విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ జయంతి, పీఆర్ ఏఈ శ్రీనివాస రావు, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

- ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



**నవతెలంగాణ-జనగామ**

విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ సూచించారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, వంట గదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు మంచి శుచిరుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అలాగే స్టోర్‌రూంలో నిల్వ ఉన్న పప్పు, బియ్యం, గుడ్లు, తదితర వాటిని తనిఖీ చేసి, ఎక్కువ కాలం నిల్వఉంచిన, పురుగు పట్టిన, తేదీ అయిపోయిన సరకులను ఉపయోగించరాదని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ క్రమంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా తీర్చిదిద్దిన మౌలిక వసతులను పరిశీలించారు. అదే విధంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మరింతగా పెంచాలని సంబంధిత ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను ఆరా తీశారు.

విద్యార్థులు ప్రతిరోజూ బడికి రావాలని, పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకోవాలని సూచించారు. మంచిగా చదువుకుంటేనే భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహశీల్దార్ యుగంధర్, ఎంపిడిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంతకుముందు రఘునాథపల్లి, నిడిగొండ పరిధిలో గల సర్వే నంబర్ ల ఆధారంగా స్థలాల రెగ్యులరైజేషన్‌ను ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు భూములు, ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)యాప్ ద్వారా స్థలాల దరఖాస్తుల వివరాలను యాప్‌లో నమోదు చేస్తూ కలెక్టర్‌కు వివరించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఒక్కొక్క ఎంపికలను కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.

# అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా : కడియం

**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**



ఏ మాత్రం నియోజకవర్గం ఆశించినస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని, ప్రభుత్వ పథకాలను అమ్ముకోవడంతోపాటు, ప్రభుత్వ భూములను కూడా కాపాడుకోలేకపోయారని అవినీతి, అక్రమాలు లేని నియోజకవర్గాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్, చిల్పూరు మండల కేంద్రాల్లో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్, చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ ఎన్నికల అనంతరం పెండింగ్లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను పరిశీలించి, నేటికీ నియోజకవర్గంలో 800 మందికి లబ్ది చేకూర్చామన్నారు. అర్హతను బట్టి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు మండలానికి 200 పైగా అందజేశామన్నారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలు ఆగకూడదని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ ఫలాలను, పేద ప్రజలకు సజావుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. అనారోగ్యానికి గురైే పేద ప్రజలు అప్పులు చేసి కార్పొరేట్ వైద్యం చేయించుకోగా, ప్రభుత్వ సాయంగా రాజకీయాలకతీతంగా సీఎం సహాయనిధి అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ ఫలాలు పొందగోరేవారు ఒక్క రూపాయి లంచం ఇవ్వద్దని సూచించారు ప్రభుత్వం అందించే పథకాలలో అవినీతి జరగొద్దని హెచ్చరించారు. ఒకవేళ ఆలస్యమైతే తనను సంప్రదిస్తే పైసా ఖర్చు లేకుండా ఆర్థిక సాయం అదేవిధంగా ప్రయత్నం ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న నాటినుండి నెల రోజుల లోపట చెక్కులు అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, అధికారులు కూడా సహకరించి, పేద ప్రజలకు మేలు కలిగే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ నిధులు విడుదలలో జాప్యం జరిగితే తప్ప, అధికారులు జాప్యం చేయకూడదని ఆదేశించారు.

నియోజకవర్గ అభివృద్ధి పట్ల పలు ప్రతిపాదనలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి, సమీకృత గురుకులం, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్, డిగ్రీ కళాశాల తో పాటు రూ.200 కోట్ల రోడ్ల నిర్మాణానికి నెల రోజుల్లో ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడచిన 15 ఏండ్లు నియోజకవర్గ నిర్లక్ష్యానికి గురైందని ఆశించిన స్థాయిలో అభివద్ధి జరగకపోగా అవినీతిమయమై, పార్టీ పదవులు సంక్షేమ ఫలాలు, అమ్ముకున్నారని దుయ్యబట్టారు. ఏది ఏమైనా గత పాలనను మరిచి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పేద ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో నిజాయితీగా అవినీతి రహితంగా రాజకీయాలకతీతంగా అందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెల్దే వెంకన్న, బూర్ల శంకర్, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కుందూరి వెంకటరెడ్డి, కోతి రాములు, పురుమాని రజాక్, బొమ్మిశెట్టి బాలరాజు, రుప్ల నాయక్, అభ్యుదయ సంఘం కన్వీనర్ పోశాల క్రిష్ణ, ఆర్ఐ రవీందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న శౌర్యయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ (ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్




**నవతెలంగాణ-జనగామ**

సెప్టెంబర్ 9న జనగామ పట్టణంలో జరుగు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల యాదిలో శౌర్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం , వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిందన్నారు. జనగామ ప్రాంతంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వం, చిట్యాల ఐలమ్మ మొదటి తిరుగుబాటు చేయడంలో కామ్రేడ్ కాసం కృష్ణమూర్తి, జాటోద్ తాను నాయక్, ఏసిరెడ్డి నరసింహారెడ్డి, గానుగపాడు నారాయణరెడ్డి, కొత్త ముకుందారెడ్డి, నల్ల నర్సింలు, దండబోయిన నరహరి, గంగసాని గోపాల్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ఆకుల పెంటయ్యలు జనగామప్రాంత ప్రజలకు రక్షణగా ఉండి సాయిధ పోరాటం నడిపిన వీరులు అని అన్నారు.

వీరులయాదిలో ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శౌర్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజానాట్యమండలి కళాకాలచే కళ్ళకు కట్టినట్టుగా అమరవీరుల యాది గీతాల సాంస్కృతిక కార్యక్రమాలు వీర తెలంగాణ వీధినాటిగా ప్రదర్శించబడుతుంది అని తెలిపారు. జనగామ కవులు కళాకారులు, మేధావులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు అందించి జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, బొట్ల శ్రావణ్, నాయకుల కొమ్ము గళ్ళ మణి, కొండ వరలక్ష్మి, గుండె మల్లేష్, దామెర సిద్ధిరాల ఉపేందర్ కచ్చు గళ్ళ వెంకటేష్ ఎండి మున్నేరు, దామెర అబ్రహం లింకన్, గట్టయ్య నాగరాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్, పోలీసు స్టేషన్‌లకు ఏబాన్ గంజాయి టెస్ట్ మెషిన్లు

- గంజాయి సేవిస్తే ఇక తప్పించుకోలేరు
- కాజీపేట ఎక్సైజ్ సీఐ వేముల చంద్రమోహన్




**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించాలన్న సీఎం ఆదేశాలతో టీఎస్ఎన్ఏబీ డైరెక్టర్ సందీప్ శాండిల్య రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమల్ హసన్‌రెడ్డి ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికలతో ఎక్సైజ్, పోలీస్ శాఖల సమన్వయంతో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు నిర్మూలనలో భాగంగా రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు సేవిస్తున్న, అమ్ముతున్న, రవాణా చేస్తున్న వారిపై రాష్ట్రవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. వారు పరివర్తన చెందేలా వారి జీవన విధానంలో మార్పు వచ్చేలా వారు జనజీవన స్రవంతిలో కలిసేలా వివిధ రకాలుగా వైద్య ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలలో, స్కూల్స్, రైల్వే స్టేషన్స్, కాలేజెస్, ఇండస్ట్రియల్ ఏరియాస్‌లాంటి ప్రదేశాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు సిఐ చంద్రమోహన్ తెలిపారు. గంజాయి సేవించి దర్జాగా రోడ్లమీద తిరుగుతూ పోలీసులకు దొరకకుండా ఉన్నటువంటి వారిని గుర్తించడం చాలా కష్టతరంగా మారుతున్నటువంటి ఈ సమయంలో గంజాయి తాగిన వారిని గుర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ ఎన్ఏబి ఆధ్వర్యంలో గంజాయి సేవించిన వారిని, తాగిన వారిని సులభంగా గుర్తించే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం గంజాయి టెస్ట్ మెషిన్లను ప్రవేశపెట్టినట్లు సిఐ తెలిపారు. అందులో భాగంగా గంజాయి తాగిన వారి నుంచి యూరిన్ షాంపుల్స్ తీసి ఈ గంజాయి టెస్ట్ మిషన్ ద్వారా పరీక్ష చేస్తే వారు గంజాయి సేవించారా ? లేదా అనేటువంటి విషయం పక్కాగా నిర్ధారణ అవుతుందన్నారు. దీని ద్వారా గంజాయి తాగిన వారిని ఈ టెస్ట్ కిట్టు ద్వారా ఒక్క నిమిషంలో సులభంగా గుర్తించవచ్చని సిఐ తెలిపారు.

గంజాయి టెస్ట్ మెషిన్ల ద్వారా 12 రకాల మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల గుట్టు విప్పవచ్చన్నారు. ఒక వ్యక్తి గంజాయి తాగిన రోజు నుంచి 6 నెలల వరకు కూడా అట్టి వ్యక్తి యూరిన్ శాంపుల్స్ తీసుకోవడం ద్వారా ఆరు నెలల వరకు కూడా అతను గంజాయి తాగాడా ? లేదా ? అనే విషయాన్ని కూడా మనం ఖచ్చితంగా నిర్ధారణ చేసుకొని అవకాశం ఈ మిషన్ ద్వారా ఉంది అని తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత, విద్యార్థులు తమకు ఉన్నటువంటి బంగారు భవిష్యత్తును గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు బారిన పడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, అలాగే వారిపై తల్లిదండ్రులు పెట్టుకున్నటువంటి ఆశలపై నీళ్లు చల్లవద్దని ప్రతి ఒక్కరు తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మలుచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ప్రతి పౌరు నీపై ఉందని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై కన్నేసి ఉంచాలని, వారి లోపట ఏమైనా అనుకోకుండా మార్పులు వస్తున్నాయా అనేటువంటిది సునిశితంగా గమనించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

## ప్రజా ఉద్యమాలకు గద్దర్ స్ఫూర్తి

- పాలకుర్తిది గొప్ప చరిత్ర
- బహుజనులంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి
- గద్దర్ యాది సభలో ప్రొఫెసర్ కాశీం



**నవతెలంగాణ-పాలకుర్తి**

ప్రజా ఉద్యమాలకు గద్దర్ స్ఫూర్తిదాయకమని, అదే స్ఫూర్తితో ముందుకు సాగి యువతను చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రొఫెసర్ కాసిం అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని యాది సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాశీం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థమయ్యే విధంగా గ్రామీణ భాషను ఉపయోగించి పాటల రూపంలో ప్రజలను చైతన్య పరిచిన గొప్ప వీరుడు గద్దర్ అని కొనియాడారు. అనేక కళారూపాలను ప్రదర్శించి ప్రజాపాటలకు బీజం వేసి ప్రజాజీవనంలో మమేకమయ్యాడని అన్నారు. పాటలతో సామాన్య ప్రజలను చైతన్యం చేశాడని గుర్తు చేశారు. అగ్రదేశం అమెరికా గురించి పాటల రూపంలో ప్రజలను వివరించి అమెరికా దోపిడి విధానం గురించి ప్రజలను పాటే ఆయుధంగా ఉపయోగించాడని అన్నారు. సమాజం కోసం గద్దర్ జీవితాన్ని అర్పించాడని తెలిపారు. పాలకుర్తిప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని, దొరలకు దోపిడీదారులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆదర్శమన్నారు. దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలే ప్రజలను ప్రభావితం చేశాయని గుర్తుచేశారు. పాలకుర్తి ప్రాంతంలో జరిగిన వ్యతిరేక పోరాటాలే ఉద్యోగులను, కవులను, కళాకారులను, మేధావులను, ఉద్యమాలకు చైతన్యం చేశాయని అన్నారు.

సోషల్ మీడియాను ఉపయోగించి పాలకులు అధికారంలోకి వస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో పనిచేసేది బహుజన వర్గాలేనని, బహుజనుల్లో ఎందుకు మార్పురావడంలేదని ప్రశ్నించారు. సర్టిఫికెట్ల కోసమే చదువుకోవడం కాదని నైపుణ్యతను పెంచడంలో బహుజనులు ముందడుగు వేయాలని సూచించారు. రాజ్యాధికారం కోసం బహుజనులందరూ ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరి నరేష్, మామిండ్ల రమేష్ రాజా, గద్దర్ సాంబయ్య, చక్రాల రఘు, చిట్యాల రామచంద్రం తో పాటు కళాకారులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ గడ్డం సమ్మయ్య సేవలు మరువలేనివి

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



పద్మశ్రీ గడ్డం సమ్మయ్య సమాచార శాఖకు అందించిన సేవలు మరువలేనివని జిల్లా పౌర సంబంధాల అధికారి కలవల శ్రీనివాసరావు అన్నారు. శనివారం సమీకృత జిల్లాఅధికారుల భవన సముదాయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య దంపతులకు స్వాగతం పలికి అతిథి మర్యాదలతో స్వాగతించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవాణా సౌకర్యాలు సరిగాలేని రోజుల్లోనే మారుమూల ప్రాంతాల్లో తమ చిందు యక్షగానం కళారూపాలతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లడం, అర్థమయ్యే రీతిలో వివరించడం, అవగాహన కల్పించి చైతన్య వంతులను చేయడంలో సమ్మయ్య పాత్ర ఎనలేనిదని డిపిఆర్ ఓ వారి సేవలను కొనియాడారు. సమ్మయ్యకు అవార్డు ఇవ్వడం శాఖకు గుర్తింపును ఇచ్చినట్లయిందన్నారు. అలాగే వారి కళారూపం చిందుయక్షగానంకు ఆదరణ కూడా లభించిందని, సమ్మయ్య ప్రజల హదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తులను సన్మానించుకోవడం తమ శాఖ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ సిబ్బంది సంపత్, రేణుక, లక్ష్మీనారాయణ, కొమురమ్మ, నరేష్, దివ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌కు రాష్ట్ర స్థాయి సాహితీ అవార్డు

**నవతెలంగాణ-లింగాలఘణపురం**



మండలంలోని కొత్తపల్లికి కవి, రచయిత, గాయకులు జనగామ శంకర్ తెలంగాణ సాంస్కృతిక సారథి, కళాసాహిత్య సాంస్కృతిక రంగాలకు చేస్తున్న సేవల గాను రాష్ట్రస్థాయి బీఎస్. రాములు సాహితి పురస్కార్ అవార్డును ప్రముఖ కవి సుప్రసిద్ధ సాహితీవేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి బీఎస్. రాములు చేతుల మీదుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో అందుకున్నారు. ఈసమావేశంలో బీఎస్.రాములు జీవితం, సాహితీరంగంలో చేసిన సేవలను అప్పటికప్పుడు పాటరూపంలో రచించి స్వరకల్పన చేసి సాహితి సమావేశంలో పాడి సాహితీవేత్తలను ఆకట్టుకొని రాష్ట్రస్థాయి బిఎస్ రాములు సాహితీ పురస్కార్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రముఖ కవులు కళాకారులు. కథ నవల రచయితలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు రుణపడి ఉంటానని, కళారంగంలో ఓనమాలు నేర్పించిన అభ్యుదయ సినీ గేయ రచయిత స్వర్గీయ జీవై.గిరి, జి.కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతీ రైతుకు రుణమాఫీ ఖాయం

**నవతెలంగాణ-కొడకండ్ల**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని దశలవారీ అమలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధారావత్ సురేష్‌నాయక్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులెవరు అధైర్య పడవద్దని రైతులకు రూ.2లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ఏమైనా సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం జరిగితే తప్ప ఎటువంటి అపోహలు లేవన్నారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తే అధికారులు సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ వాళ్లు కావాలని ధర్నాలతో రాద్ధాంతం చేస్తున్నారని ప్రతి టిఆర్ఎస్ నాయకునికి కార్యకర్తకు రెండు లక్షల రుణమాఫీ వర్తించిందని టిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ, యువజన, అనుబంధ సంఘాల నాయకులు అధ్యక్షులు గ్రామాల్లో రైతులకు సలహాలు సూచనలు అందించాలన్నారు.పాలకుర్తి నియోజకవర్గం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందియాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవీందర్ జిల్లా నాయకులు అబ్దుల్లా పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



మహబూబాబాద్
ఆదివారం ఆగస్టు 25, 2024 www.navatelangana.com




## ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు సేవకులుగా పనిచేయాలి..

### పరిచయ కార్యక్రమంలో మరిపెడ ఏడీఏ వి.విజయ్‌చంద్ర

**నవతెలంగాణ-మరిపెడ**

రైతులు బాగుంటేనే ఈ దేశం బాగుంటుందని ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ డీలర్లు రైతులకు సేవకులుగా పనిచేయాలని మరిపెడ ఏడీఏ వి.విజయ్‌చంద్ర అన్నారు. శనివారం గిరిపురం రైతు వేదికలో ఏర్పాటుచేసిన పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మరిపెడ ఏడీఏ పరిధిలో ఉన్న 9 మండలాలకు చెందిన ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ డీలర్లతో కొత్తగా వచ్చిన ఏడీఏ వి.విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలిపి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయచంద్ర మాట్లాడుతూ ప్రతి షాపు లో రికార్డులు తప్పనిసరిగా మేయింటెన్ చేయాలని. ఎక్స్‌పైర్డ్ మందులను ప్రత్యేక ప్యాకేజీలో వాటిని భద్ర పరచాలని డీలర్లకు సూచించారు. పొరపాటునఎక్స్‌పైర్ మందులు అమ్మినా రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని డీలర్లకు గుర్తు చేశారు. బయో కెమికల్ వాడటం వల్ల రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ఒకవేళ రైతులు తెలియకే అడిగినా వాటిని అమ్మకూడదని దానిపై చట్టరీత్యా నేరం ఉంటుందన్నారు. మీ దగ్గరికి వచ్చిన రైతులకు ఆమందులు వాడకూడదని ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని కోరారు, సొంత లాభాల కోసం కాకుండా రైతు ప్రయోజనాల కోసం డీలర్లు సేవ చేయాలని పేర్కొన్నారు. రైతులు డీలర్ల పైన నమ్మకంతో మీ దగ్గరికి వచ్చినప్పుడు వారి కావలసిన మందులను మాత్రమే ఇవ్వాలన్నారు. లైసెన్స్ లేని షాపులు ఏమైనా ఉంటే అనుమతి కోసం దరఖాస్తులు చేసుకొని తెచ్చుకోవాలన్నారు. ప్రతి డీలర్ కు కనీసం 10వ తరగతి పాసైన ఫెయిల్ అయిన సర్టిఫికెట్ ఉండాలన్నారు. నెల రోజుల తర్వాత మరిపెడ సబ్ డివిజన్ పరిధిలో 3 టీమ్ లుగా ఏర్పడి మరిపెడ వ్యవసాయ శాఖ పరిధిలో ఉన్న 9 మండలాలను తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అంతేగాక డీలర్లు అసోసియేషన్ ఏర్పాటు తప్పనిసరిగా చేసుకొని వారంతా ఏడీఏ పరిధిలో ఉన్న గ్రూపుల్లో యాడ్ కావాలని కోరారు. సమాచారం అంతా వాట్సాప్ గ్రూపులో ఎప్పటికప్పటికీ తెలియజేస్తామని సభ్యులకు వివరించారు. అనంతరం వివిధ మండలాలకు చెందిన డీలర్లు ఆయనను సన్మానించారు. నూతనంగా వచ్చిన ఏడీఏ విజయచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ, తొర్రూర్, పెద్దవంగర, నరసింహులపేట, దంతాలపల్లి, చిన్న గూడూర్ కొరవి, సిరోలు, డోర్నకల్, ఏవోలు వీరాసింగ్, భాస్కర్ ,మురళినాయక్, జయరాజ్, స్వాతి స్వామి, నర్సింగరావు, మరిపెడ మండల పెస్టిసైడ్ అండ్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి హరీష్, కోశాధికారి జడల సురేందర్, సహాయ కార్యదర్శి ప్రసాద్, గొంద్రాల అంబరీష, గోపాల్ రెడ్డి, నాగరాజు, రంగయ్య, రమేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి: ఐఎఫ్‌టీయూ

**నవతెలంగాణ- మరిపెడ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపాలిటీ కార్మికులుగా మహిళలు పెద్ద మొత్తంలో పనిచేస్తున్నారని వారందరికీ పురుషులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్ టీయూ )జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మరిపెడ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమైక్య(ఐ ఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ మేనేజర్ సంపత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కొత్తపెల్లి రవి మాట్లాడుతూ పాలకవర్గం స్పందించకపోతే కార్మిక సంఘాల సంఘటిత పోరాటలను, ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్పందించిన మున్సిపల్ మేనేజర్ సంపత్ వీలైనంత తొందరలో సమస్యలు పరిష్కరిస్తామని కార్మిక సంఘ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముజంపల్లి వీరన్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రామ్ లాల్, నాయకులు పద్మ, వెంకటమ్మ, నీలమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలి

### తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**నవతెలంగాణ-తొర్రూరు**

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో శనివారం తొర్రూరు లో స్థానిక తహశీల్దార్‌కు చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా గిరిజనులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్‌లు, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్, చెన్నోజు విజయ్‌కుమార్, నడిగడ్డ ఉపేందర్, శివ,నడిగడ్డ సందీప్, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, భాస్కర్ నాయక్, భూక్యా నాగేష్, ధరావత్ తేజస్, మాదగాని వరుణ్, సతీష్,సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ- మరిపెడ**




తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మరిపెడ మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సీతారాంపురం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మండల టీపీటీఎఫ్‌సభ్యులు హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరిపెడ మండలం నూతన అధ్యక్షునిగా నల్లా పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ హఫీజర్, ఉపాధ్యక్షులుగా చందా రవీంద్రకుమార్, జి.మంజుభార్గవి, కార్యదర్శులుగా ఎం.రవి, డి.మల్లయ్య, బి.లచ్చిరాంలు ఎన్నికయ్యారు. ఈఎన్నికకు ఎన్నికల అధికారిగాటీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. విష్ణువర్దన్ రెడ్డి , ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలంలు పాల్గొని మాట్లాడుతూ పని సర్దుబాటు పేరుతో మారుమూల ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చే ప్రక్రియను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు పర్యవేక్షణ అధికారులైన మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులను, డైట్ లెక్చరర్ మొదలైన వారిని ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ ఆర్థిక బిల్లులను క్రమ పద్ధతిలో త్వరగా చెల్లింపులు చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**నవతెలంగాణ-గూడూరు**

గూడూర్ గ్రామపంచాయతీ పరిదిలోని చంద్రుగూడెం గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన పసునూరి రాధమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది వారి కుటుంబాన్ని మాజీ గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామిలు పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో కన్నబోయిన వెంకన్న కుమారస్వామి, శివ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నవతెలంగాణ-గూడూరు**



మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల పదిమంది లబ్ధిదారులకు రూ. 2,51,500 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా నాయ కులు వాంకుడోత్ కొమ్మాలు, చంటి స్వామి, మండల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలను మోసగించిన రాష్ట్ర ప్రభుత్వం



### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

**నవతెలంగాణ-తొర్రూరు**

రాష్ట్రంలో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీలను రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్స్ వేతనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసగించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సంపూర్ణ, డి.స్నేహబిందులు విమర్శించారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగిన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ సమావేశం గండి శైలజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు వ్యతిరేకంగా 24 రోజులపాటు సమ్మె నిర్వహించిన ఫలితంగా అంగన్ వాడీటీచర్లకు రూ.రెండు లక్షలు, ఆయాలకు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించడంతో పాటు మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా మార్చే అంశాలపై నిర్దిష్టమైన హామీలు పొందాకే సమ్మె విరమించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవరించి కొత్త జీవోలను విడుదల చేసి అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్వయంగా ప్రకటించారని, అంగన్‌వాడీల ధర్నా సందర్భంగా ఐసిడిఎస్ డైరెక్టర్ కూడా స్పష్టమైన హామీ ఇచ్చి నేడు మాత్రం బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జిఓ ఆధారంగా రిటైర్మెంట్ అయ్యే టీచర్లకు రూ.లక్ష, ఆయాలకు రూ.యాభై వేలు బ్యాంక్ అకౌంట్‌లల్లో జమ చేయడం, మినీ టీచర్లకు మెయిన్ టీచర్ వేతనాలు కాకుండా మినీ వేతనాలు మాత్రమే జమ చేయడం చూస్తుంటే అంగన్‌వాడీలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించినట్లు స్పష్టంగా అర్థమవుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాత జీవో స్థానంలో కొత్త జీవో జారీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మీని టీచర్లకు మెయిన్ టీచర్ల వేతనాలను బకాయిలతో సహా విడుదల చేయాలని, లేనియెడల అంగన్‌వాడీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ జమ్ముల శ్రీను, అంగన్‌వాడీ యూనియన్ (సీఐటీయూ) నాయకురాళ్లు పసుల స్వరూప, సుకన్య, మంజుల, ఝాన్సీ, వీరలక్ష్మి, యాకలక్ష్మి, సంధ్యారాణి, సాంబలక్ష్మి, శారద, సరిత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను వెంటనే నిలిపివేయాలి

### అఖిల పక్ష పార్టీల డిమాండ్

**నవతెలంగాణ-బయ్యారం:**

సీఎంసి స్థలాన్ని కబ్జా చేసి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా కట్టడాలు నిర్మించడాన్ని తక్షణమే నిలిపివేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రభుత్వ అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడుతూ..మండల కేంద్రంలో ఉన్న గ్రామానికి చెందిన స్థలంలో కొంతమంది స్వార్థపరులు అక్రమంగా గ్రామ పంచాయతీ నుంచి గాని, మండల రెవెన్యూ అధికారుల నుంచి కాని, ఆర్ అండ్ బి అధికారుల నుంచి గాని ఎటువంటి అనుమతులు లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టడం సరైంది కాదని, తక్షణమే ఆ నిర్మాణాలను నిలుపుదల చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఒక వైపు జాతీయ రహదారి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్న క్రమంలో అక్రమ కట్టడాలు నిర్వహించకుండా అధికారులు చూడాలని వారు కోరారు. చట్టపరంగా కోర్టు పరిధిలో ఈసమస్య ఉందని, అయినా నిర్మాణాలు చేపట్టడం ఆక్షేపణీయమని వారు తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బయ్యారం అభివృద్ధికి స్థానికంగా ఉన్న ప్రజలు, రాజకీయ పార్టీల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాయని, ఆ కోవాలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రాథమిక వైద్య కేంద్రం ఏర్పాటు, మండల రెవెన్యూ, మండల అభివృద్ధి కార్యాలయాల నిర్మాణం, పోలీస్ స్టేషన్ ఏర్పాటు లాంటి ఎన్నో నిర్మించి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించిన చరిత్ర బయ్యారం గ్రామ అభివృద్ధి కమిటీకి ఉందని, అటువంటి స్థితిలో నేడు గ్రామానికి చెందిన స్థలాన్ని కొంతమంది స్వార్థపరులు, అవకాశవాదులు, కొంతమంది ద్రోహులు చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని సీఎంసి స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారని వారు విమర్శించారు. సీఎంసి స్థలంలో అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరుతూ మండల తహసీల్దార్‌ను కలిసి వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామానికి నష్టపరిచే ఎటువంటి కార్యక్రమాలు చేపట్టిన అఖిలపక్ష పార్టీలుగా అడ్డుకొని తీరుతామని, ఎట్టి పరిస్థితులలో గ్రామానికి నష్టం జరగకుండా చూస్తామని, సీఎంసి స్థలం సాధించే వరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని, ఈ క్రమంలో ప్రజలందరిని భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మండా రాజన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు ముల్కూరి జగ్గన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు రామచంద్రుల మురళి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏనుగుల ఐలయ్య, సీపీఐ మండల నాయకులు బిందెల కళింగ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నామ బాబురావు, నాయకులు రామగిరి భిక్షం, బిల్లకంటి సూర్యం, నాయని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## వార్డు ఆఫీసర్ యాకయ్య కుటుంబానికి భరోసా..

### రూ:4,33,700 ఆర్థిక సాయం అందజేత

**నవతెలంగాణ -మరిపెడ**

మరిపెడ మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ యాకయ్య మృతిచెందగా ఆయన కుటుంబానికి మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు భరోసా కల్పించారు. శనివారం ఖమ్మంలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యాకయ్య భార్యకు రూ:4,33,700 నగదును అందజేశారు. ఈసందర్భంగా వార్డ్ ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు మాట్లాడుతూ మాతో కలిసి పనిచేసిన మా మిత్రుడు యాకయ్య మా మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈసంఘటనను మర్చిపోలేక పోతున్నామన్నారు. వార్డు ఆఫీసర్ల సంఘం ఆధ్వర్యంలో వారికి ఆర్థికంగా తోడ్పడాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆదేశాల మేరకు రూ.4 లక్షల 33 వేల 700 రూపాయలను వారి కుటుంబానికి అందించామని తెలిపారు. మున్సిపల్ వార్డు ఆఫీసర్ల సంఘం నాయకులు ప్రభాకర్, లింగరాజుతో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్‌కుమార్

**నవతెలంగాణ-పెద్దవంగర:**



సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ్డెకొత్తపల్లి పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని కొరిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలి జ్వరాలు వస్తున్నాయని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేదంటే, నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులు సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. ఫంగస్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచి వడబోసిన నీటిని త్రాగాలని, దోమలు ధరిచేరకుండా దోమతెరలు వాడాలని తెలిపారు. చిన్నపాటి జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది బూబా, ఆశా కార్యకర్త పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రమేష్‌బాబుకు సత్కారం

**నవతెలంగాణ-ఇనుగుర్తి**



నెల్లికుదురు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌బాబును శని వారం చిన్న నాగారం మాజీ సర్పంచ్ గాయపు జయపాల్ రెడ్డి, చెడుపాక వెంక న్నలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐకి అభినందనలు తెలిపారు.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**నవతెలంగాణ-గార్ల:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో టి.వెంకన్న అధ్యక్షతన శనివారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ రూ.రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి గద్దె ఎక్కిన తరువాత రుణా మాఫీకి ఆంక్షలు విధించడం సరైంది కాదని విమర్శించారు. మూడు విడతలుగా మాఫీ చేస్తున్నట్లుగా ప్రకటించి రైతులను నమ్మిస్తూ కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసి మిగతా రైతులను నిలువునా ముంచడాన్ని మండిపడ్డారు. రైతు లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే సంఘం అధ్వర్యంలో దశలవారీగా ఆందోళన లు చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో నాయకులు రుక్మారావు, జి.మాధవరావు, మానియా, మనోహర్, వి.సక్రు, సర్వయ్య,మంగయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

### సీనియర్ సివిల్ జడ్జి సి.సురేష్

**నవతెలంగాణ-మరిపెడ**

తల్లిదండ్రులను వదిలి చదువుల కోసం వచ్చిన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నిర్వాహకులకు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.సురేష్ సూచించారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఉన్న నరసింహుల పేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. గురుకులంలో ఉన్న విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం తొర్రూర్ సివిల్ జడ్జి మట్ట సరిత తో కలసి గురుకుల పాఠశాలలోని వంటగదిని, పరిసర ప్రాంతాలను సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారంగా విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వండిన ఆహార పదార్థాలను, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు విష జ్వరాలు ఇతర వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా మెరుగైన సౌకర్యాలు అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.భారతి, మరిపెడ అదనపు ఎస్ఐ జి.సంతోష్ పలువురు న్యాయవాదులు తదితరులు ఉన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**నవతెలంగాణ-నెల్లికుదురు**



మండలంలోని రావిరాల గ్రామంలో కత్తుల గీతకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి గుగులోతు బాలాజీనాయక్‌లతో కలిసి శనివారం అందించినట్లు రావిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకటరెడ్డి రేఖ అశోక్‌లు తెలిపారు ఈకార్యక్రమంలో నాయకులు గోరంట్ల రవీందర్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### గిరిజన గురుకుల పాఠశాలలో ఎంపీడీవో అకస్మికంగా తనిఖీలు..

**నవతెలంగాణ -మరిపెడ**



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని మరిపెడ ఎంపీడీవో పి.విజయ అన్నారు. శనివారం మరిపెడ శివారులో ఉన్న మినీ గిరిజన గురుకుల పాఠశాల, గిరిజన డిగ్రీ గురుకుల కళాశాల లో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మకంగా తనిఖీలు నిర్వహించారు. మినీ గురుకుల విద్యాలయంలో విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉందని హాస్టల్ నిర్వాహకులపై ఎంపిడిఓ మండిపడ్డారు. పిల్లల ఆరోగ్యాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మెనూ ప్రకారంగా భోజనాన్ని అందించాలని కోరారు. అంతేగాక మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని వారికి ఆదేశించారు. మినీ గురుకుల విద్యాలయంలో అన్నం ఎక్కువగా మిగలడంతో మళ్లీ సద్దన్నం రాత్రి వేళల్లో పిల్లలకు పెడుతున్నారా అంటూ వర్కర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన డిగ్రీ కళాశాలలో 120 మంది ఉండవలసి ఉండగా అందరు విద్యార్థులు లేరని ఆవేదన చెందింది. ఇందులో ఒక విద్యార్థికి డెంగ్యూ వచ్చిందని తెలుపగా ఆమె వెంటనే ప్రభుత్వ డాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. జ్వరం వచ్చిన విద్యార్థులకు ప్రత్యేకమైన విశ్రాంతి రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిల్లలకు ఎలాంటి లోటుపాట్లు వచ్చిన సహించమని వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సోమోజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న, తోపాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## ముసలమ్మ దేవాలయంలో అరుదైన పునుగు పిల్లి

**నవతెలంగాణ- కొత్తగూడ**



మండలంలోని గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ఆరుదైన ఉడుత (పునుగుపిల్లి) శనివారం ప్రత్యక్షమైంది. తిరుమల తిరుపతి గుట్టపై వెంకటేశ్వరుడి దేవుడికి తైలంగా భావిస్తారు. అలాంటి ఉడత పునుగు పిల్లి ప్రత్యక్షం కావడంతో భక్తులు చూసేందుకు దృష్టి కేంద్రీకరించారు. ముసలమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న చెట్టుపై తిరుగుతుండడంతో భక్తులు గమనించారు

## గుంజేడు ముసలమ్మ దేవాలయం

## ఇన్‌ఛార్జ్ ఈవోగా శేషగిరి బాధ్యతల స్వీకరణ

**నవతెలంగాణ- కొత్తగూడ**



గుంజేడు ముసలమ్మ ఆలయ ఈవోగా శేషగిరి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు శనివారం స్వీకరించారు. కొన్ని రోజుల క్రితం గుంజేడు ముసలమ్మ ఈవో భిక్షమాచారి ఏసీబీకి పట్టుపడ్డారు ఆస్థానంలో శేషగిరి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలను చేపట్టారు తదుపరి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు

## కమ్యూనిస్టుల పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి



**నవతెలంగాణ-గార్ల:**

తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు కమ్యూనిస్టుల పోరా ట వారసత్వాన్ని ముందుకు తీసు కు వెళ్ళాలని డోర్నకల్ మండల సీ పీఐ(ఎం) సీనియర్ నాయకులు వెన్నం కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక మంగపతిరావు భవనంలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మానుకోట తాలుకలో గార్ల మండలం అనేక ఉద్యమాలకు కేంద్రంగా ఉండేదని మండలాలతో పెనవేసుకున్న 8 ఏండ్ల పోరాట అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలను సమీకరించి పోరాటాలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వలస వచ్చి డోర్నకల్ మండల పార్టీ నిర్మాణం లో ఒకరిగా ఉంటూ, వృద్ధ్యాప్యాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ కార్యక్రమాలలో ఉంటున్న కృష్ణారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, డోర్నకల్, గార్ల మండల నాయకులు దాసరి మల్లేశం, విపి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ ఐ నాయకులు వి.వీరభద్రం, వ్యకాస నాయకులు గంధసిరి వీరన్న, శ్రీను, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి: ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ-బయ్యారం:**



తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణను ప్రయివేటు ఏజెన్సీలకు ఇవ్వటం మానేయాలన్నారు. . పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సివిల్ సప్లయ్ ద్వారా సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, వారికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు



## దొంగతనానికి పాల్పడితే కఠిన చర్యలు

**-ఇంట్లో చోరీ చేసిన కేసులో వ్యక్తి అరెస్ట్**

**-ఎస్సై, పోలీస్ సిబ్బందిని అభినందించిన సీఐ**

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ఓ ఇంట్లో చోరీ చేసిన వ్యక్తిని దుగ్గొండి ఇంచార్జి సీఐ చంద్రమోహన్ అదుపులోకి తీసుకొని శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల కేంద్రంలోని గత బుధవారం కొత్తపల్లి లత భర్త క్రాంతికుమార్ వత్తి రీత్యా ఇంట్లో నుండి బయటకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లో చొరబడి బీరువా పగలగొట్టి చెవి కమ్మలు, 2.5గ్రా, మాటీలు 2.5గ్రా, పాప కమ్మలు 2.5,గ్రా వేలి ఉంగరం 2.5, 15 తులాల పట్టీలు రూ.10వేలు ఎత్తుకెళ్లినట్టు గుర్తించి బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఎస్సై సిహెచ్ రఘుపతి అప్రమత్తమై చోరీ జరిగిన ఇంటిని సిబ్బందితో పూర్తిస్థాయిలో పరిశీలించి కేసు ఛేదించే దిశగా నిఘా పెంచారు. ఈ క్రమంలో అక్కడి పరిసర ప్రాంతాల్లో అనుమానంగా తిరుగుతున్న నిందితుడిని పట్టుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. నిందితుడు చెన్నారావుపేట మండలానికి చెందిన రాజుగా(32) గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు. రాజుపై గతంలో 9కేసులు ఉన్నట్లు విచారణలో తేలింది.అతి తక్కువ సమయంలో కేసు ఛేదించిన ఎస్సై, పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు. ఈ సమావేశంలో పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ సారయ్య, కానిస్టేబుల్ రాజు, రవికుమార్, సుమన్, ఎర్రయ్య, సీతారామరాజు లతో పాటు తదితర సింబ్బంది పాల్గొన్నారు.

## తూర్పు కోటలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ కాశిబుగ్గ

ఖిలా వరంగల్ తూర్పు కోట లోని హనుమాన్ సెంటర్ వద్ద శనివారం శ్రీమాత స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శరత్ మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, సిఐ మల్లయ్యలు మాట్లాడుతూ పేద ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోకపోవడం వలన సమస్య తీవ్రత పెరిగి కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సమస్యను ముందే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందన్నారు.కార్యక్రమంలో శ్రీమాతా స్వచ్చంద సేవా సమితి అధ్యక్షులు ముద్దసాని మల్లిక కార్యదర్శి నన్నపు సంజీవరావు డివిజన్ నాయకులు సంగరాబోయిన చందర్, ధర్మరాజు, కేశవరాజు, రాంబాబు, విష్ణు, శ్రీనివాస్, రాజమల్లు, శ్రీను, రాజు, రాజేష్, మధు, అలెగ్జాండర్, కుమార్, స్వచ్చంద సంస్థ ప్రతినిధులు, శరత్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్**

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేటు, ప్రభుత్వ రంగ పాఠశాలలు కచ్చితంగా తమ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులను ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్స్ కోసం నామినేషన్ చేయాలని, ఈ ప్రక్రియ ఈ నెల చివరి లోపు అన్ని పాఠశాలల్లో పూర్తి కావాలని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచన ఎలా పెంపొందించాలి, తమ చుట్టూ ఉన్న సమస్యలపైన ఎలా పరిశీలన, పరిశోధన గావించి వినూత్న పరిష్కా రాలు ఎలా రాబట్టాలి, అలాంటి ఐడియాలను ఎలా ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ కోసం నామినేట్ చేయాలి లాంటి అంశాలపైన ఇప్పటికే రకరకాల వేదికల ద్వార ఉపాధ్యాయులకు ప్రేరణను కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతీ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల తప్పనిసరిగా ఈ నెల చివరిలోపు తమ పాఠశాల నుండి ఐదు నామినేషన్లు పూర్తి చేయాలని, లేని యెడల శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరు స్థాయిలో కూడా ఇన్స్పైర్ నామినేషన్ల ప్రక్రియ మీద రివ్యూలు జరుగుతున్నాయని, కాబట్టి పాఠశాలలు చివరి తేదీ అయినటువంటి సెప్టెంబర్ 15 వరకు వేచి చూడకుండా ముందస్తుగా చివరి తేదీ ఆగస్టు 31లోపు పూర్తి చేయాలని ప్రకటనలో కోరారు.

## రక్షణ కల్పించాలని మహిళల భారీ ర్యాలీ

**ప్రణాళిక ప్రకారమే వైద్యురాలిపై అత్యాచారం హత్య**

**బరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి యాదగిరి**

నవతెలంగాణ-కాశిబుగ్గ

పక్క ప్రణాళిక ప్రకారమే కలకత్తాలోని జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య జరిగిందని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఆరోపించారు. కలకత్తాలోని మహిళా వైద్యురాలిపై జరిగిన ఘటనను నిరసిస్తూ శనివారం లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నుండి బాలాజీనగర్ జంక్షన్ వరకు రక్షణ కల్పించాలని కోరుతూ శాంతిర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం చేసి హత్య చేయడం అత్యంత దారుణం అన్నారు. ఇంతటి దారుణానికి కారకుడైన సంజయ్ రాయ్ ని, అతనికి సహకరించిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రవిరాకుల ప్రసంగి, చిలువేరు సుస్మిత, జన్ను ప్రవీణ్, జన్ను చిట్టి, కంది రవి, ఎస్‌కె పాషా, పోలబోయిన శ్రీనివాస్, జనగాం నాగరాజు, పట్టెం మొగిలి, ఎలకంటి రాజలింగం, రాజు, వినయ్, అఖిల్, అక్షయ్, ప్రేమలత, ఉమా, మనీలా, అనిత జ్యోతి, సంపత్, మాలతీ, ఆగయ్య గౌస్‌పాషా, కనకలక్ష్మీ, దేవేందర్, శంకరాచారి, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని స్తంభంపల్లిలో ఇటీవల మతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు హిండిగే శంకర్‌రావు కుటుంబాన్ని శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మతికి గల కారణాలను మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆధర్యపడవద్దని తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధర్మారెడ్డి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెంబిరి బాబురావు, రామారావు, గోపాల్‌రావు, శంకర్‌రావు, తదితరులు ఉన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు శనివారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోకి ఎవరు వచ్చినా తమ పార్టీ కార్యకర్తల అనుమతి, ఆమోదంతో తీసుకుంటామన్నారు. బీజేపీలో సుదీర్ఘకాలం పని చేసిన రామారావుకు తమ పార్టీలో సరైన గుర్తింపు గౌరవం ఉంటాయన్నారు. తూర్పు నియోజకవర్గంలో బీసీలకు అన్యాయం జరిగితే తాను ఊరుకోనన్నారు. తమకు అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై కొట్లాడుతామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బీసీ బహుజన సంఘం జిల్లా అధ్యక్షుడు, మజ్దూర్ మోర్చా జిల్లా కన్వీనర్, 24వ డివిజన్ అధ్యక్షుడు ధర్మపురి రామారావు నాయకులు బేతి రంజిత్, నేతని రాంప్రసాద్, వేణు, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కూచన రమేష్, జూపాక అనిల్, ముష్కే ప్రమీల, రవీందర్, సుభాన్, లీలావతి, సరిత, గగన్, ఆసిన్, గౌసి, త్రైసిన్, శ్రీకాంత్, అరవింద్, రవీందర్, తదితరులు ఉన్నారు.

## రాక్స్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో శనివారం రాక్స్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని మాజీ అధ్యక్షుడు వేల్పుల రాజు, సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీకి అధ్యక్షుడుగా గాదుదుల అశోక్, ఉపాధ్యక్షుడుగా గాడుదుల తరుణ్, జనరల్ సెక్రటరీగా గాడుదుల రాజు, క్యాషియర్‌గా తోకల అశోక్‌లు ఎన్నికయ్యారు.

## రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

నవతెలంగాణ-ములుగు



రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈ నెల 27న ములుగు జిల్లా పర్యటన నిమిత్తం ములుగు జిల్లా రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ , రెడ్ క్రాస్ అధ్యక్షులు దివాకర టిఎస్ మర్యాదపూర్వకంగా కల్సి శాలువా , పూల మొక్కతో సన్మానించి రెడ్‌క్రాస్ కార్యక్రమలపై కలెక్టర్ కి వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) సీహెచ్ మహేందర్ జీ, ఆర్డీఓ కె సత్యపాల్ రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ ఎ అప్పయ్య, రాష్ట్ర పాలకమండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాద్‌రావు, జిల్లా సలహాదారు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి చుంచు రమేష్, పాలక మండలి సభ్యులు రాజిరెడ్డి, బండి ఈశ్వర్, గూడూరు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'ఆర్గానిక్'తో ఆరోగ్యంతో పాటు అధిక దిగుబడి

**ఆర్గానిక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ నాగరాజు**

నవతెలంగాణ-గోవిందరావుపేట

రైతులు తమ పంటలపై ఆర్గానిక్ ఉత్పత్తులను వినియోగించడం వల్ల మంచి ఆరోగ్యం అధిక దిగుబడి సాధించవచ్చని కేబి ఆర్గానిక్ కంపెనీ వరంగల్, కరీంనగర్ ఏరియా అభివృద్ధి అధికారి నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో ములుగు ఏరియా ఎస్ఈ ఎస్ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్గానిక్ వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అపరిమితమైన విషతుల్య క్రిమిసంహారకాల వినియోగం వల్ల పర్యావరణం దెబ్బ తినడంతో పాటు, ప్రజల ఆరోగ్యం కూడా క్షీణించి, నానాటికి క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. విస్తృతంగా రసాయన క్రిమిసంహారకాల వినియోగం పెరిగి దిగుబడును రాక రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని అన్నారు. ఇప్పుడు రైతుల కోసం భారతదేశంలో మొట్టమొదటిసారిగా బొటానికల్ ఆధారిత ఆర్గానిక్ పెస్టిసైడ్స్‌ను కేబీ ఆర్గానిక్ అందిస్తుందని అన్నారు. అత్యాధునిక మార్కర్ కాంపౌండ్ టెక్నాలజీతో పర్యావరణానికి ప్రమాదం లేకుండా పురుగులను తెగులను సమర్థవంతంగా నివారించే సామర్థ్యం ఉన్న ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను అందిస్తున్నామని అన్నారు. పీహెచ్ టన్నర్ వరిలో నాటిన నెల రజుల వ్యవధిలో ఎకరానికి ఒక లీటరు ఎరువు ద్వారా గాని ఇసుక ద్వారా గాని చల్లినట్లయితే వరి పిలకల శాతం పెరగడంతో పాటు నేల పి.హెచ్ సామర్థ్యాన్ని నిలకడగా ఉంచుతుంది. నేలలో గతంలో నిలువ ఉన్న ఎరువుల మిశ్రమాలను కరిగించి మొక్కకు అందిస్తుంది. తద్వారా ఎరువుల వినియోగం తగ్గుతుంది. వరిలో నాచును మొలవకుండా మొలిచిన నాచును లేకుండా చేస్తుందన్నారు. బ్యాలెన్స్



స్టిక్ ను లీటర్ నీటికి 0.4 ఎంఎల్ చొప్పున పంటలపై అన్ని రకాల మందులతో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే మందును వధా పోనీయదు వర్షం నుండి రక్షిస్తుంది. మందుల వినియోగ శాతాన్ని పెంచుతుంది. నీటి పిహెచ్ పర్సంటేజీని స్థిరీకరిస్తుంది. పత్ర కణజాలాలలో అధిక కాలం నిలువ ఉంచడం వల్ల ఉపయోగం ఉంటుందని తెలిపారు. వేప నూనె వినియోగాన్ని కూడా రైతులు పెంచుకోవాలి. వరి పంటపై ఆర్గానీం 3000 పి పి ఎం అనే యాప నూనెను నెలరోజుల వ్యవధిలో ఒకసారి ఎరువుతో గాని పిచికారి మందులతో గానీ కలిపి వాడినట్లయితే పురుగు దోమ గుడ్డు దశ సమూలంగా నాశనం కావడమే కాకుండా మొక్క చేదుగా ఉండడం వల్ల దోమ రసం పీల్చకుండా మొక్కలు సురక్షితంగా ఉంటాయి. కేబి ఉత్పత్తి చేస్తున్న అన్ని రకాల ఆర్గానిక్ మందుల వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ రాజ్ కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో అవంతరాలు లేకుండా చర్యలు

**బల్దియ మేయర్ గుండు సుధారాణి**

నవతెలంగాణ-వరంగల్

రాంపూర్, అండర్ రైల్వే గేట్ ప్రాంతాల్లో నీటి సరఫరా అవరోధాల నియంత్రణకు జనరేటర్, సంపు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పరిధి 56వ డివిజన్ పరిధిలో గల వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్‌తో పాటు ధర్మసాగర్ నుండి అండర్ రైల్వే గేట్, రాంపూర్ ప్రాంతాలకు నీరు అందించే 60 ఎంఎల్‌డి పైపు లైన్‌కు గల సంపును మేయర్ భట్టుపల్లి, అమ్మవారిపేట ప్రాంతాల్లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి నీరు అందించే ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైప్ లైన్‌వాల్వ్‌ను పరిశీలించడం జరిగిందని, నీటి సరఫరా కొనసాగే సమయంలో కరెంట్ సరఫరాలో అంతరాయం వల్ల నీటి సరఫరా దీర్ఘ కాలం నిలిచిపోతుందని,ఈ సమస్యను అధిగమించడానికి ధర్మసాగర్ ఫిల్టర్‌బెడ్‌లో ప్రత్యేకంగా జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని, పైపులైన్ పరిధిలోకి రాంపూర్ ప్రాంతం కూడా వస్తుందని, ఈ ప్రాంతం ఎత్తుగా ఉండడం వల్ల (నీటి సరఫరా లెవల్స్ అందక పోవడం వల్ల) రాం పూర్ 800 కే ఎల్ ట్యాంక్ వద్ద సంపు ఏర్పాటు చేసి అట్టి నీటిని మోటార్ల ద్వారా ఈ ఎస్ ఎల్ ఆర్ లలోకి పంపి నీటి సరఫరా చేయడం ద్వారా అండర్ రైల్వే గేట్ ప్రాంతాలతో పాటు రాంపూర్ వాసులకు అందరికి ఇబ్బంది లేకుండా సమాంతరంగా నీటి సరఫరా



జరిగేలా చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులకు సూచించారు. వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌లో పర్యటించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ శాఖ గతంలో ఈ ఫిల్టర్ బెడ్ యందు మిషన్ భగీరథ పనులు నిర్వహించే క్రమంలో ఉన్న సంప్ కు కనెక్షన్ ఇవ్వక నిరుపయోగం గా ఉన్నదని, ఆ సంప్‌కు వెంటనే స్లాబ్ నిర్మించి మోటార్ ఏర్పా టుచేసి ఉపయోగంలోకి తేవడం ద్వారా ఖాజీపేట, గోపాల్ పూర్ ప్రాంతాల్లో నీటి సరఫరా మెరుగు పడుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు మహేందర్, శ్రీనివాస్, డి ఈలు సంతోష్, సారంగం, రాజకుమార్, ఏఈలు మోజామిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలతో సజనాత్మకత పెంపు

**ములుగు ఆర్టీవో సిరాజ్ అహ్మద్**

**ములుగులో ఘనంగా బాలగోకులం**

నవతెలంగాణ-ములుగు

సాంస్కృతిక కార్యక్రమాలు, నత్యప్రదర్శనలతో చిన్నారుల్లో సజనాత్మకత పెంపొందుతుందని, శ్రీకష్ణ, గోపికల వేషధారణలతో చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన చేశారని జిల్లా రోడ్డు రవాణా శాఖ జిల్లా అధికారి సిరాజ్ అహ్మద్ అన్నారు. శనివారం ములుగులోని తంగేడు స్టేడియంలో బాలగోకులం ఉత్సవ సమితి అధ్యక్షుడు గంగ్రకోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ సంస్కతీ, సాంప్రదాయాలు గొప్పవని, కులమతాలకతీతంగా పండగులు జరుపుకోవడం భారత్‌లోనే చూస్తుంటామన్నారు. భారత రాజ్యాంగం ఎన్నోవిలులను కూడగట్టుకుందన్నారు. చిన్నారులు గోపికలు, చిన్నికష్ణల వేషధారణలో అలరించారని, వారిని తయారు చేయించిన గురువులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలగోకులంలో పాల్గొన్న పాఠశాలలకు శివాజీ చిత్రపటాలను మోమెంటోలుగా అందజేశారు. రాష్ట్రీయ సేవికా సమితి ప్రతినిధి వాంకుడోతు జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచే మంచి నడవడిక అలవాటు చేయాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సద్గునాలు



అలవాటు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు నూనె భిక్షపతి పులిహోరా పొట్లాలు అందజేశారు. సన్‌రైస్ స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు సౌండ్ సిస్టం అందజేశారు.ఈ కార్యక్రమంలో జోహార్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ.జావీద్, బ్రాహ్మణి స్కూల్ కరస్పాండెంట్ కర్ర రాజేందర్ రెడ్డి, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కోటిరెడ్డి, సెయింట్ ఆథోనీస్ స్కూల్ కరస్పాండెంట్ కవిత, బిట్స్ స్కూల్ ప్రిన్సిపల్స్ కొలగాని రజినీకాంత్, గిరిగాని కవిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి, సాధన స్కూల్ కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి, లిటిల్ ఫ్లవర్ ప్రతినిధి కష్ణ, అరవింద పాఠశాల కరస్పాండెంట్ అక్కల సతీష్, భవాని స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత సాధనకు నైపుణ్య శిక్షణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

మహిళ సాధికారత సాధించడానికి మహిళలకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ ఉపయోగపడుతుందని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. వరంగల్ నగరంలోని మండి బజార్‌లో ఆదివారం డాక్టర్ పెర్లీ ఫౌండేషన్ విమెన్ రిసోర్స్ సెంటర్, టైలరింగ్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిస్టర్ సహాయ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలకు అన్ని రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని ముఖ్యంగా టెక్స్టైల్, గార్మెంట్స్ మేకింగ్, బ్యూటీషియన్, తదితర రంగాలలో మహిళలకు ఉన్న ఉపాధి మార్గాల ద్వారా వారు ఆర్థికంగా అభివద్ధి చెందడానికి, ఆర్థిక సాధికారత సాధించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈలక్ష్యాన్ని సాధించడానికి ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ మహిళలకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శనివారం టైలరింగ్ శిక్షణ రిసోర్స్ సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్యూటీషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు



సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్ ప్రభు, సుధీర్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ ఆఫీస్ మేనేజర్ అజయ్‌కుమార్, మైఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతి, మలుపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జన్ను అహరోను, తదితరులు పాల్గొన్నారు.

## యువత మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలి

**మానసిక వైద్యులు డాక్టర్ ఎస్ భరత్‌కుమార్**

నవతెలంగాణ-పర్వతగిరి

యువత మానసికంగా దృఢత్వాన్ని కలిగి ఉన్నప్పుడే ఏ పనినైనా సులభంగా,, సంపూర్ణంగా చేయగలుగుతారని ప్రముఖ మానసిక వైద్యులు ఎస్ భరత్ కుమార్ అన్నారు. వర్ధన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య అధ్యక్షతన "టెలి మానస్" ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నచిన్న విషయాల పట్ల ఒత్తిడికి, వ్యాకులతకు లోను కావద్దని ఏట్టి పరిస్థితుల్లో తొందరపడి నిర్ణయాలను తీసుకోవద్దని సూచించారు. ఎల్లప్పుడూ విద్యార్థులు ఆనందంగా, సంతోషంగా, ఉల్లాసంగా ఉన్నప్పుడే చక్కగా చదివి ఎంచుకున్న లక్ష్యాలను చేరుతారని




సూచించారు. ఏదైనా మానసిక సమస్యలు ఎదురైనప్పుడు 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి చికిత్స పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య, అధ్యాపకులు రాజేంద్రప్రసాద్ సువర్ణవేణి రాజ్ కుమార్, తిరుపతి, శోభారాణి, స్వరూప, సమీనా, డా:వేణు మాధవి, అధ్యాపకేతర సిబ్బంది రజిత, అనిల్ కుమార్, వనమాల, ఇద్దమ్మ పాల్గొన్నారు.

## ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్

**అధిక కేసుల పరిష్కారానికి సహకరించాలి**

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,**

**సీనియర్ సివిల్ జడ్జీ కన్నయ్య లాల్**

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ




అధికార సంస్థల సూచనల మేరకు 28 రోజున ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు పోలీస్ అధికారులు, సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలియజేశారు. లోక్ అదాలత్ పట్ల ఎలాంటి న్యాయ సలహా సూచనల కొరకు అయిననూ న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో జే సౌఖ్య, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ములుగు, జి రవీందర్, సిఐ. పస్రా, ఏ శ్రీనివాస్ సిఐ ఏటూరునాగారం, బండారి కుమార్, సీఐ వెంకటాపూర్, జే. సతీష్ ఎస్ఐ. వెంకటపూర్, ఏ కమలాకర్ ఎస్ఐ పస్రా, ఎన్. శ్రీకాంత్‌రెడ్డి ఎస్ఐ తాడ్వాయి, షైక్ మస్తాన్ డిసిఆర్బి, సిహెచ్ వెంకటేశ్వర్ రావు ఎస్ఐ ములుగు, ఎస్కే. తాజుద్దీన్ ఎస్ఐ ఏటూరునాగారం, టివిఆర్. సూరి ఎస్ఐ మంగపేట, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలో పీఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం అయిందని ఆ సంఘం మండల అధ్యక్షుడు భూక్య రాములు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్ పర్యవేక్షణలో పర్వతగిరి మండల అధ్యక్షుడు భూక్య రాములు గారి ఆధ్వర్యంలో మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలో గతంలో కన్నా ఊహించని రీతిలో సభ్యత్వ నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ నమోదు కార్యక్రమానికి సహకరించిన అసోసియేట్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు, రాష్ట్ర బాధ్యులు నరసింహారావు, సురేష్, జిల్లా బాధ్యులు పాక కుమార్, నాగేశ్వరరావు, డాక్టర్ కుమార్, రాజు, కేశవులు నరేందర్, వేణు మరియు ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా మండల శాఖ పక్షాన కతజ్ఞతలు చెప్పారు.

## జిల్లాస్థాయి ఛాంపియన్ షిప్‌లో చరణ్‌కు గోల్డ్‌మెడల్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలోని శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగా ఛాంపియన్ షిప్‌లో అదే పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న టి. చరణ్‌కు గోల్డ్ మెడల్, 7వ తరగతి చదువుతున్న కె.రాధికలు



సిల్వర్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు విజయ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పి.ఈ.టి భవాని,ఉపాధ్యాయులు కష్ణకిషోర్ కుమార్, సుజాత పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తు శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

శ్రీకష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక విజ్‌డం పాఠశాల, విశ్వ జెనిత్ పాఠశాలల్లో శ్రీకష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు గోపికలు, కష్ణుని వేషధారణలతో పాటలు, నత్యాలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులకు భారతీయుల పండుగలు, వాటి విశిష్ట





తలను తెలపడం కొరకే ప్రతి సంవత్సరం పాఠశాలలో వివిధ రకాలైన వేడుకలను నిర్వహిస్తామని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్, ఎర్రబెల్లి హరికుమార్ అన్నారు. ఈ వేడుకలలో విజ్‌డం పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లహరి స్కూల్లో ఘనంగా శ్రీకష్ణాష్టమి వేడుక

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ లో శ్రీకష్ణాష్టమి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ అంతపూల పరిమళంతో, ఆధ్యాత్మికతతో నిండిపోయింది. పిల్లల రంగురంగుల వస్త్రధారణతో పండుగ వాతా వరణం ప్రతి బింబించింది. విద్యార్థులు రాధా కృష్ణ వస్త్రధారణలతో అలరించారు. ఎంతో ఉల్లాసంగా శ్రీకష్ణ జననం, శ్రీకష్ణ లీలలు నాటకాన్ని చిన్నారులు రక్తి కట్టించారు. తదుపరి విద్యార్థులు



ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు పండుగ ప్రత్యేకతను తెలుపుతూ నత్య గానాలతో ఆనందంతో వేడుకను జరుపుకున్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ రవిచంద్ర మాట్లాడుతూ శ్రీకష్ణాష్టమి వేడుకను విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషం కలిగించిందన్నారు. చిన్నారుల శ్రీకష్ణ రాధ వేషధారణ చూపరులను మంత్రముగ్ధుల్ని చేసింది అన్నారు. విద్యార్థులకు ప్రీ ప్రైమరీ స్థాయి నుండి పండుగల ప్రాముఖ్యతను తెలుపుతున్నామని వివరించారు. సంస్కతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడానికి స్కూల్లో ఇలాటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, మహేష్, సవిత, భాగ్యలక్ష్మి, స్వర్ణలత, జ్యోతి అనురాధ, సమీన, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు 'పద్మ' చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు లో ఆవుల విజయ, జన్ను కొమురమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారిరువురి కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం అందజేశారు. ఆమె వెంట నాయకులు తొర్రి కుమార్ యాదవ్, దోని సంపత్,మాసాని భిక్షపతి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | ఆగస్టు 25, 2024 | www.navatelangana.com


## దొంగతనం కేసులో ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం చెన్నారావు పేట మండలం తిమ్మరాయుని పహాడ్ గ్రామంలో దొంగతనం చేసిన ఇద్దరు దొంగల అరెస్ట్ వారి నుండి రూ. లు 76,500 విలువ గల వెండి, బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు శనివారం ఎస్సై విజయ్ కుమార్ తన సిబ్బందితో కేసముద్రం రోడ్డు లోని మహర్షి స్కూల్ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా, ఈదులపూసపల్లి వైపు నుండి ఇద్దరు వ్యక్తులు స్కూటీ బండిపై వస్తుండగా వారిని ఆపి తనిఖీ చేసే క్రమంలో వారు ఇరువురు పారిపోవుటకు ప్రయత్నించగా వెంటనే వారిని పట్టుకొని అనుమానంతో వారిని తనిఖీ చేయగా వారు వస్తున్న స్కూటీ డిక్కీలో కొన్ని వెండి, బంగారు వస్తువులు ఉండగా అవి ఎక్కడివని అడుగగా, ఈ నెల 13వ తేదీ రాత్రి పూట మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న ఇంటి యొక్క వెనకాల ఉన్న తాళం పగులగొట్టి, ఇంట్లోని టేబుల్ డ్రాలో ఉన్న వెండి, బంగారు వస్తువులు రూ. 10,000వేలు దొంగతనం చేసుకొని పోయి వాటిలో నుండి నగదు డబ్బులను వారి జల్సాలకు వాడుకోగా మిగిలి వెండి బంగారు వస్తువులను ఎక్కడైనా షాపులో అమ్ముటకు తీసుకొస్తున్నామని తెలిపినారు. అంతేకాకుండ చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయునిపహాడ్ గ్రామంలో కూడా సదరు ఇద్దరు వ్యక్తులు సోడ శేఖర్ అను నతనితో కలిసి దొంగతనంచేశామని ఒప్పుకోగా, వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కోర్టుకు పంపినట్లు తెలిపారు. నిందితులుగా సంపంగి శేఖర్, పంజాల రాజేష్ లున్నారని తెలిపారు.

## జయశంకర్ భూపాలపల్లి

### శ్రీ నారాయణ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణ, సత్యభామ, గోపిక, బల రామ వేషధారణలతో పాఠశాలకు వచ్చారు. ఉట్టి కొట్టు కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్, భానుచందర్ డైరెక్టర్, రవి. ప్రిన్సిపాల్ స్రవంతి ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్స హించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవచ్చునన్నారు.

**ఫ్రొబెల్ హై స్కూల్ లో..**



గణపురం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ హై స్కూల్ లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో బలరా మకృష్ణుని వేషధారణలు వేసి గోపికలతో వేడుకలు జరుపుకున్నారు ఉట్టి పట్టుకొని ఉట్లు కొట్టారు. మన సంస్కృతిని కాపాడుకునేందుకు పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు పిల్లలకు తెలియజేసేందుకు ఈ వేడుకలను జరుపుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్.కృష్ణ కరస్పాండెంట్ పబ్బ శివశంకర్, డైరెక్టర్లు జగన్‌రెడ్డి యాదగిరిలు తెలిపారు.

### ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

నవతెలంగాణ-రేగొండ



మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల లో శనివారం ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాణి విద్య నికేతన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బండి శోభన్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అమ్మాయిలు గోపికలుగా, అబ్బాయిలు శ్రీకృష్ణునిగా వేషధారణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని ఉట్టి కొట్టారు. జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, రమేష్, దేవేందర్, మధు రవీందర్, సుమన్, రాధిక, ఉజ్వల, ఫైమా, శిరోమణి, సౌమ్య, శశాంక, అబేద విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

**విక్టరీ హైస్కూల్‌లో..**

మండల కేంద్రంలోని విక్టరీ హైస్కూల్‌లో శనివారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణుని చిత్రపటానికి విక్టరీ స్కూల్ కరస్పాండెంట్ కటకం రాజు ముందుగా పూలమాలలు అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు.. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణ పాత్రలతో విద్యార్థులను అల్లరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఉట్టి కొట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజు విద్యార్థులకు శ్రీకృష్ణుని జీవిత చరిత్రను వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, రాకేష్, స్వప్న, మౌనిక, శిరీష,అర్చన, అనురాధ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

### వేంకటేశ్వరస్వామి దేవాలయ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని మర్రిగూడెం సమీ పంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న నిధుల దుర్వి నియోగం పై విచారణ చేపట్టాలని న్యాయ వాది భూక్యా హరి నాయక్ అధికారులను కోరారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో నిధుల దుర్వినియోగం పై విచారణ చేపట్టాలని, ధ్వజస్తంభం పునర్నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యేని ఆహ్వానించకుండా ఏకపక్ష ధోరణితో వెళ్తున్నందుకు ఎండోమెంట్ అధికారిపై చర్యలు తీసుకోవాలని వరంగల్ దేవాదాయ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లకు శనివారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ బానోత్ మల్లిబాబు, మండల కాంగ్రెస్ నాయకులు భూక్యా అశోక్ నాయక్, భూక్యా రామ్ సింగ్ నాయక్, గుగులోత్ ఉపేందర్ తదితరులున్నారు.

# కూరగాయల సాగుకు రాయితీ

ఉద్యాన పట్టుపరిశ్రమ , మహబూబాబాద్
జిల్లా అధికారి మరియన్న

నవతెలంగాణ -నెల్లికుదురు/మహబూబాబాద్

కూరగాయల మొక్కలు, కూరగాయ పందిళ్లకు రాయితీలు ప్రభుత్వం ఇస్తున్నందున ఈ సాగుతో రైతులకు ఎంతో లాభ సాటిగా ఉంటుందని ఉద్యాన పట్టు పరిశ్రమ మహబూబాబాద్ జిల్లా అధికారి మరియన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ప్రతి వానాకాలంలో టమాట, వంగ, బెండ, బీర, సొర, కాకర, దోస, ఆకుకూరలు, మునగ, కరివేపాకు, పుదీన మొదలైన కూరగాయల పంటలను వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారని, కూరగాయల సాగును మరింత ప్రోత్సహించే విధంగా కూరగాయల నారు మొక్కలను రాయితీపై ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా కూరగాయల సాగును విస్తరించే దిశగా కూరగాయ పంటలైన టమాట, వంగ నూతన పంటలైన క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలి, రెడ్ క్యాబేజీ తదితర నారు మొక్కలను అత్యంత ఆధునిక పద్దతుల్లో ఉద్యాన నైపుణ్య కేంద్రం జీడిమెట్ల, ఉద్యాన నైపుణ్య కేంద్రం ములుగు నర్సరీలలో పెంచి రైతులకు ఒక ఎకరాకు 8 వేల మొక్కలు రాయితీపై ఇవ్వడం జరుగుతుందని తెలిపాడు. సాగునీరు, మంచి భూమి ఇతర వసతులు కలిగిన ఆసక్తి గల రైతులు ఈ నారు మొక్కలను రాయితీపై పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సమీప వ్యవసాయ అధికారి నీని లేదా ఉద్యాన అధికారిని సంప్రదించాలని కోరారు. రైతులు ఈ కూరగాయల సాగు చేసినప్పుడు మేలైన యాజమాన్య పద్ధతులైన ఎత్తు మడులు, మల్చింగ్, ట్రెల్లిస్ విధానం, పందిరి సాగు, సేంద్రియ పద్ధతులు, వేప నూనె వాడకం, వర్మీ కంపోస్ట్ ఉపయోగించుట తదితర నూతన పద్ధతులు అవలభించాలని రైతులకు వివరంగా విశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీనిని మహబూబాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ( రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ప్రారంభమైన ఎంసీపీఐ(యూ) శిక్షణ తరగతులు

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) జిల్లా శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా ఎంసీపీఐ(యూ) పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాద గోని రవి హాజరై మాట్లాడారు. సమసమాజ స్థాపన నిర్మాణం కోసం పార్టీ సభ్యులు కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేసి బహుజనులకు రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు ఈశిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా ఎంసీపీఐ(యూ) సీనియర్ నాయకులు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఈసం రామయ్య, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, నాయకులు బందెల వీరస్వామి, గుండ గాని సత్తయ్య, కటకం బుచ్చిరామయ్య, వేల్పుల వెంకన్న, మారం నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

### తొలి తెలుగు పత్రిక సిత సంవత్సర వేడుకలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ -ఇనుగుర్తి

స్థానిక మండల కేంద్రానికి చెందిన కవులు రచయితలు ఒద్దిరాజు సీతా రామచంద్ర రావు, రంగ వరంగారావు సోదరులు కలిసి ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రాంతంలో తొలి తెలుగు దినపత్రికతెనుగు పత్రికశత సంవత్సర వేడుకలను ఈనెల 27న ఇనుగుర్తి గ్రామంలోని రైతు వేదిక భవనంలో నిర్వహిస్తున్నట్లు ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒద్ది సుభాష్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాత్రికేయులు, మన తెలంగాణ దినపత్రిక సంపాదకులు దేవరపల్లి అమర్ పాల్గొంటున్నట్లు తెలిపారు. పాత్రికేయ జిల్లా సంఘాల బాధ్యులు, జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అధిక సంఖ్యలో హాజరై తెలుగు పత్రిక శత సంవత్సర వేడుకలను విజయవంతం చేయాలని ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒద్ది రాజు సుభాష్ ఆహ్వానం కోరారు.

### ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు




డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు శనివారం అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆహు తులను ఆకట్టుకున్నారు. ఈకార్య క్రమంలో కృష్ణునికి పూజ అలాగే విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ఉట్టి కొట్టే విధానం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ లక్ష్మీనారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న, డైరెక్టర్ కెవిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, నాగరాజు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



### ముమ్మరంగా జేవీవీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-గార్ల:

సామాన్య ప్రజానీకంలో శాస్త్ర విజ్ఞాన ప్రచారం, శాస్త్రీయ ఆలోచన దక్పథాన్ని పెంపొందించడానికి జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని జేవీవీ మండల అధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్ అన్నారు. జేవీవీ మండల కమిటీ ఆధ్వర్యంలో జేవీవీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని జూనియర్ కాలేజి, బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలు,ప్రాథమిక పాఠశాల ల్లో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను కలిసి జేవీవీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఈకార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు మాళోత్ శివ, పి.నాగేశ్వర్ రావు, పుల్లయ్య,వీరస్వామి, కవిత, రాము, పద్మావతి, కన్నయ్య, ప్రిన్సిపల్ రాజకుమారి, డాక్టర్ శ్రీనివాస్, వి.రవీందర్, సత్యనారాయణ, సోమన్న తదితరులు ఉన్నారు.

### నేడు ఆర్యవైశ్యుల సామూహిక వనభోజనాలు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మండల, పట్టణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరికీ వాసవి క్లబ్ సభ్యులందరికీ శ్రావణమాసం ఈనెల 25వ తేదీన నేడు(ఆదివారం) కంఠాయపాలెం రోడ్డులో ఉన్న బృందావన్ రియల్ ఎస్టేట్‌లో సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు బిజ్జాల అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు పాల్గొంటారని, ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున తొర్రూరు మండల ఆర్యవైశ్యులు, తొర్రూరు పట్టణ ఆర్యవైశ్యులు అందరూ సకుటుంబ సమేతంగా ఈ వనభోజన కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయగలరని బిజ్జాల అనిల్ కోరారు.

### ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- ఇనుగుర్తి

స్థానిక మండల కేంద్రంలో ఎంతోమంది క్రీడాకారులను తమ క్రమశిక్షణతో తయారుచేసి జిల్లా, రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలలో ఆడించి పథకాలను సాధించేలా కృషి చేసిన ఇనుగుర్తి వాలీబాల్ కోచ్ సట్ల భిక్షపతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నడు. విషయం తెలుసుకున్న పూర్వ వాలీబాల్ క్రీడాకారులు ఓరుగంటి మురళి, గాదుదుల వీరన్న, మధు రూ.3000ల ఆర్థిక సాయం అందజేశారు.